Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

వినాయక చవితి శుభాకాంక్షలు



పాఠకులు,
ప్రకటన కర్తలు,
హితులు,
సన్నిహితులకు
వినాయక చవితి
శుభాకాంక్షలు

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 292 విశాఖపట్నం, 7 సెప్టెంబరు 2024 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## విశ్వసనీయ ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తున్న మెడికవర్ హాస్పిటల్స్





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** యూరప్‌లోని అతి పెద్ద హెల్త్‌కేర్ గ్రూపులలో ఒకటి గా ప్రపంచ వ్యాప్తంగా 12 దేశాలలో కార్య కలాపాలు నిర్వహిస్తూ అత్యంత గౌరవనీయమైన హెల్త్‌కేర్ బ్రాండ్ గా గుర్తింపు పొందటంతో పాటుగా 24 హాస్పిటల్స్ తో భారతదేశంలో ప్రముఖ హాస్పిటల్స్ చైన్ గా గుర్తింపు పొందిన మెడికవర్ హాస్పిటల్స్ ఇప్పుడు విశాఖపట్నం నగర వాసుల కోసం తమ క్యాన్సర్ సేవలను విస్తరించింది. విశాఖపట్నంలో భారీ స్థాయిలో 100 పడకల ప్రపంచ స్థాయి క్యాన్సర్ హాస్పిటల్ గా మెడికవర్ ఏర్పాటు చేయగా, కేంద్ర పౌర విమానయాన శాఖామాత్యులు గౌ॥ కింజరాపు రామ్మోహన్ నాయుడు చేతుల మీదుగా ఇది ప్రారంభమైనది.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో విశిష్ట అతిధిగా గౌ. వై. సత్య కుమార్ యాదవ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్యారోగ్య,

(మిగతా 2లో)

## ఉన్నత విద్యమండలి సదస్సులో ఏయూ అధికారులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఉన్నత విద్యమండలి వర్చువల్ విధానంలో నిర్వహించిన సదస్సులో ఏయూ అధికారులు పాల్గొన్నారు. శుక్రవారం ఏయూ పాలక మండలి సమావేశ మందిరం నుంచి వర్చువల్ విధానంలో జరిగిన ఈ సదస్సులో ఏయూ వీసీ ఆచార్య జి.శశిభూషణ రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీమ్ లీజ్ సంస్థ ప్రతినిధులు విద్యార్థులకు ఇంటర్న్‌షిప్స్ అందించడం, ఓడిఎల్ విధానంలో కోర్సుల నిర్వహణ, డిజిటల్ స్కిల్స్ తదితర అంశాలను అందించడంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అందించారు.

ఈ సదస్సులో ఏయూ సీడీసీ డీన్ ఆచార్య టి.వెంకట కృష్ణ, దూరవిద్య సంచాలకులు ఆచార్య ఎన్.విజయ్ మోహన్, ప్లేస్‌మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం - ఏపీలో వర్షాలు



**అమరావతి:** వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా శుక్రవారం ఏపీలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, ఎన్టీఆర్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, కోనసీమ, తూ.గో, ప.గో, కృష్ణా, గుంటూరు, బాపట్ల, కర్నూలు, అనంతపురం, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతిలో తేలికపాటి వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## చవితి వేడుకలకు విశాఖ ముస్తాబు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వినాయక చవితి పర్వదినం సందర్భంగా నగరంలో సందడి వాతావరణం నెలకొంది. గత వారం రోజులుగా అన్ని ప్రాంతాల్లోనూ వినాయక పందిళ్లు వెలిసాయి. ఆలయాలను అందంగా అలంకరించారు. గత రెండు రోజులుగా పూజా సామాగ్రి విక్రయాలు పెద్ద ఎత్తున మొదలయ్యాయి. నగరంలోని ప్రధాన మార్కెట్లతో పాటు రైతు బజార్లు, ప్రధాన రహదారులపై కొబ్బరి, అరటి పండ్లు, అన్ని రకాల పళ్ళు, పూలు, వినాయక బొమ్మల విక్రయాలు జరుగుతున్నాయి. వాటిని కొనుగోలుకు ప్రజలు మార్కెట్లకు తరలిన తరుణంలో శుక్రవారం మధ్యాహ్నం వర్షం కురవడంతో వ్యాపారాలు దెబ్బతిన్నాయి.వర్షపు నీటికి పత్రి పూలు తడిసి ముద్దయ్యాయి.దీంతో దుకాణాలు వెల వెల పోయాయి వినాయక పందిళ్లు కూడా దెబ్బతిన్నాయి. పలు చోట్ల వినాయక బొమ్మలు బొమ్మలు తడిసి పోయాయి. శనివారం వినాయక చవితిని ఆడంబరంగా జరుపుకోవాలని ప్రజలు ఎంతగా ఎదురు చూసిన తరుణంలో ఇబ్బందులు పడ్డారు.

(మిగతా 2లో)




వినాయక చవితి శుభాకాంక్షలు




ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన

ఈ పథకం గృహ వినియోగదారులకు మాత్రమే వర్తిస్తుంది

| సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు సామర్థ్యం (లోడ్) | ఉత్పత్తి అయ్యే యూనిట్లు (సుమారు) | వినియోగదారునికి వస్తున్న ప్రస్తుత బిల్లు | సోలార్ ఏర్పాటుకు తరువాత వచ్చే బిల్లు (సుమారు) | ఏడాదికి ఆదా (సుమారు) | ప్రభుత్వ రాయితీ |
|---|---|---|---|---|---|
| 1 కిలోవాట్ | 120 యూనిట్లు | రూ 1000/- | రూ 338/- | రూ 8000/- | రూ 30,000/- |
| 2 కిలోవాట్లకు | 240 యూనిట్లు | రూ 2000/- | రూ 333/- | రూ 20,000/- | రూ 60,000/- |
| 3 కిలోవాట్లకు | 360 యూనిట్లు | రూ 3000/- | రూ 1000/- | రూ 32,000/- | రూ 78,000/- |

ఈ పథకం వలన గృహ వినియోగదారులకు అతి తక్కువ విద్యుత్ బిల్లు వస్తుంది.

ఇంటి పైకప్పు పై కనీసం 10 చ.మీ./ 100 చ.అ. స్థలం లో 1kWp సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకోవచ్చు

Union Bank SBI Bank of Baroda Bank of India Indian Bank Canara Bank Bank of Maharashtra

ఈ పథకానికి తక్కువ వడ్డీకే బ్యాంకు రుణాలు లభిస్తాయి.

Sector-5, Opp Sivaji Park North Gate, MVP Colony, Visakhapatnam -530017
8885134562 info@raypower.in www.raypower.in

పి ఎం సూర్య ఘర్ ముఫ్తి బిజీలి యోజన,
ఎంఎస్ఎల్ సోలార్ వారి వినాయక చవితి శుభాకాంక్షలు





9347052341 : వాట్సాప్

నాణ్యమైన సోలార్ ప్రాజెక్టు అమర్చటంలో అనుభవం వున్న నిపుణులు, కేంద్రప్రభుత్వ, ఎం మ్ ఎన్ ఆర్ ఈ,, సూచించిన డీ సీ ఆర్ పేనల్స్, ఇన్వెర్టు, హాట్ డిప్ గేల్వనైజడ్ స్ట్రక్చర్, ఇరవై అయిదు సంవత్సరాలు వినియోగదారులకు గ్రిడ్ కనెక్ట్ చేసే, పి ఎం సూర్య ఘర్ ముఫ్తి బిజీలి యోజన, సంస్థ "ఎం ఎస్ ఎల్ సోలార్ " కేంద్ర ప్రభుత్వ రాయితీ 78వేల రూపాయల వరకు, వినియోగదారులకు బ్యాంకు రుణ సదుపాయం, డిస్కాంకు సమర్పించ వెలసిన పత్రాలను కూడా "ఎం ఎస్ ఎల్" సోలార్ కంపెనీ వారే చేసి, పి ఎం సూర్య ఘర్ ముఫ్తి బిజీలి యోజన పథకం సత్ఫలితాల కోసం కంపెనీ క్రుషి,



(మొదటి పేజీ తరువాయిలు)

## విశ్వసనీయ ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తున్న మెడికవర్ హాస్పిటల్స్




కుటుంబ సంక్షేమ వైద్య విద్య శాఖామాత్యులు, మరియు గౌరవ అతిథులుగా గౌరవ అతిథులుగా గౌ. గొలగాని హరి వెంకట కుమారి మేయరు - విశాఖపట్టణం, గౌ॥ శ్రీభరత్ మతుకుమిల్లి ఎంపి - విశాఖపట్టణం, గౌ॥ వెలగపూడి రామకృష్ణ బాబు ఎమ్మెల్యే - విశాఖపట్టణం (తూర్పు), గౌ॥ పల్లా శ్రీనివాసరావు ఎమ్మెల్యే - గాజువాక, గౌ. గంటా శ్రీనివాసరావు ఎమ్మెల్యే - భీమిలి, గౌ॥ ఎ.జి.వి. ఆర్ నాయుడు (గణబాబు) ఎమ్మెల్యే - విశాఖపట్టణం (పశ్చిమ), గౌ॥ పంచకర్ల రమేష్ బాబు ఎమ్మెల్యే - పెందుర్తి, గౌ॥ పెన్మెత్స విష్ణుకుమార్ రాజు ఎమ్మెల్యే - విశాఖపట్టణం (ఉత్తరం), గౌ॥ సి హెచ్ వంశీ కృష్ణ శ్రీనివాస్ ఎమ్మెల్యే - విశాఖపట్టణం (దక్షిణం) పాటుగా మెడికవర్ హాస్పిటల్స్ ఇండియా చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి అనిల్ కృష్ణ , మెడికవర్ హాస్పిటల్స్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు డాక్టర్ ఏ శరత్ రెడ్డి , పి హరికృష్ణ , డాక్టర్ కృష్ణ ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

రోగి కేంద్రీకృత ఆరోగ్య సంరక్షణ పరంగా అత్యున్నత ప్రమాణాలను అనుసరించే మెడికవర్ హాస్పిటల్ అందుబాటు ధరల్లో ఖచ్చితమైన చికిత్సను అందించటంలో దేశవ్యాప్తంగా తన ప్రత్యేకతను నిలుపుకుంది. అత్యాధునిక సాంకేతికత తో అత్యున్నత నైపుణ్యం మిళితం చేసి ఇక్కడ అందించే వైద్య సేవలు ఎంతోమందికి నూతన జీవితాన్ని అందిస్తాయి. ఒకేచోట సమగ్రమైన ప్రపంచస్థాయి క్యాన్సర్ వైద్య సేవలను ఇది అందిస్తుంది. తమ హాస్పిటల్ ప్రారంభం గురించి మెడికవర్ హాస్పిటల్స్ ఇండియా చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి అనిల్ కృష్ణ మాట్లాడుతూ " భారత దేశం లో అగ్రగామి మల్టీనేషనల్ హాస్పిటల్ చైన్ గా ప్రస్తుతం 24 హాస్పిటల్స్ని మేము నిర్వహిస్తుండటంతో పాటుగా ప్రతి సంవత్సరం లక్షలాదిమందికి ఖచ్చితమైన వైద్య సేవలను అందిస్తున్నాము. అత్యంత నిష్ణాతులైన 40 మందికి పైగా డాక్టర్ల తో పాటుగా ప్రపంచస్థాయి సదుపాయాలు ఇక్కడ అందుబాటులో ఉంటాయి అని అన్నారు.

మెడికవర్ హాస్పిటల్స్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు డాక్టర్ ఏ శరత్ రెడ్డి, పి హరికృష్ణ మాట్లాడుతూ "హెల్త్ సిటీ, ఆరిలోవ విశాఖపట్నంలో 100 పడకలతో ఏర్పాటు చేసిన ఈ క్యాన్సర్ హాస్పిటల్లో ఆపరేషన్ థియేటర్స్ తో పాటుగా పెద్ద సంఖ్యలో ఐసియు బెడ్స్ కూడా వున్నాయి. ప్రపంచ స్థాయి వైద్య సదుపాయాలు కలిగిన ఈ హాస్పిటల్ లో బోన్ మారో ట్రాన్స్ ప్లాంట్, 4D పెట్-సిటి స్కాన్, ఎలెక్ట్రా వెర్సా hd రేడియేషన్ థెరపీ, ఇమేజ్ గైడెడ్ బ్రాక్ థెరపీ, రోబోటిక్ సర్జరీ సేవలతో అత్యున్నత వైద్య సంరక్షణ అందించటం మా లక్ష్యం. తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ , తెలంగాణా తో పాటుగా మహారాష్ట్ర, కర్ణాటక లలో కూడా మెడికవర్ కార్యకలాపాలు నిర్వహిస్తుందని త్వరలోనే మరిన్ని రాష్ట్రాలకు విస్తరించనున్నాం " అని అన్నారు.

## చవితి వేడుకలకు విశాఖ ముస్తాబు

శుక్రవారం ఉదయం నుండి పెద్ద ఎత్తున మట్టి వినాయక బొమ్మలను నగరంలో పంపిణీ చేశారు పర్యావరణహితం కోరి వాటిని ప్రజలకు అందజేశారు తెల్లవారుజాము నుండి పూర్ణా మార్కెట్తో పాటు ఇతర ప్రధాన మార్కెట్లు రద్దీగా ఉన్నాయి. ముఖ్యంగా పూర్ణా మార్కెట్, రామకృష్ణ జంక్షన్, చావుల మదుం ఏరియాలు లోతట్టు ప్రాంతాలు కావడంతో వ్యాపారాలు దెబ్బతిన్నాయి.చవితి వేడుకలకు వరుణుడు అడ్డం పడడంతో ప్రజలు కొంత అసంతృప్తికి లోనయ్యారు. అయితే హిందువుల తొలి పండుగ వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో జరుపుకునేందుకు ఇంటిల్లపాది సిద్ధమవ ుతున్నారు. ఇప్పటికే ఇళ్లను మామిడి తోరణాలతో ముస్తాబు చేశారు. పాలీలను వినాయక బొమ్మలను కొనుగోలు చేశారు శనివారం ఉదయం ఈ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు.

# వాసవి వీక్ లో భాగంగా జర్నలిస్ట్ డే



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సమాజానికి రెండు కళ్ళు చెవులు మాదిరిగా నిరంతరం శ్రమించే జర్నలిస్టులను సత్కరించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని వాసవియన్ కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు పేర్కొన్నారు. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ వాల్తేర్ కపుల్స్ డిస్ట్రిక్ట్ వి 201 ఏ రీజియన్ టూ జోన్ వన్ శాఖ ఆధ్వర్యంలో వాసవి వీక్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రామా టాకీస్ రోడ్డు శ్రీనగర్ ఎస్ ఎం గెస్ట్ హౌస్ వద్ద జర్నలిస్ట్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన పలువురు సీనియర్ రిపోర్టర్లు ఫోటో వీడియో గ్రాఫర్లను దుస్సాలువాలతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ ముందుగా పాత్రికేయ మిత్రులకు జర్నలిస్టు డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవి క్లబ్స్ సమాజాభివృద్ధి కోసం చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అడ్డగళ్ళ వివి గుప్తా అధ్యక్షులు పి వినోద్ కుమార్ ప్రధాన కార్యదర్శి ఎస్ రఘురాం కోశాధికారి కే రామకృష్ణ చైర్మన్ కపుల్ వాసవి వీక్ జి నారాయణమూర్తి రమణి పూర్వ అధ్యక్ష కార్యదర్శులు ఇతర ప్రతినిధులు సభ్యులు మహిళా విభాగం ప్రతినిధులు పాల్గొని జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు.

గౌరవ సత్కారాన్ని అందుకున్న వారిలో సీనియర్ పాత్రికేయులు నేమాల హేమ సుందరరావు(గ్రేటర్ టుడే )ఎమ్మెస్సార్ ప్రసాద్, (GTPL)ఇరోతి ఈశ్వరరావు(మెట్రో టీవీ), కిల్లి ప్రకాశరావు (విశాఖ సమాచారం), విశాఖటుడే మహేష్,అరుణ (డక్కన్ క్రానికల్), మీనాక్షి (ACT), మాధవి(వార్త),జ్యోతి (Vaji), ఎన్.రామకృష్ణ (Sky line), ఎల్. ఎన్ నాయుడు(విశ్వభారత్), మదన్ (24x7 మీడియా ),వంకాయల ప్రభాకర్(సిటీ కేబుల్ ),చెరుకు శ్రీనివాస్ (SDV),శివ దిలీప్ (GTPL), ఎస్.రామకృష్ణ (BRK), జగన్ మోహన్(విశ్వచిత్రకళ ),టివిఎన్ ప్రసాద్(స్మార్ట్ సిటీ న్యూస్ ), నగేష్(ఆంధ్రప్రభ), బి.ఆనంద్(సిటీ కేబుల్)సింగుపురపు యుగంధర్ (తెలుగు విజన్ టీవీ ), రాఘవ (విశ్వభారత్) ఇతర పాత్రికేయులు ఫోటో వీడియో జర్నలిస్టులు మహిళా జర్నలిస్టులు ఉన్నారు.

# పోలీస్ సిబ్బంది యొక్క శాఖాపరమైన సమస్యల పరిష్కారానికి సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తాం



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఐపిఎస్ నిత్యం ప్రజాసేవలో నిమగ్నమై ఉండే పోలీస్ సిబ్బంది యొక్క శాఖాపరమైన సమస్యల పరిష్కారానికి పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ శ్రీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఐపిఎస్ సెప్టెంబర్ 6న జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "పోలీస్ గ్రీవెన్స్ డే" కార్యక్రమాన్ని నిర్వహించారు.

జిల్లా పోలీసుశాఖలో వివిధ హోదాల్లో పనిచేస్తున్న పోలీసు అధికారులు,సిబ్బంది సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి ముఖ్య ప్రాధాన్యతను ఇస్తూ సిబ్బంది యొక్క వృత్తిపరమైన, ఆరోగ్యపరమైన, వ్యక్తిగతమైన పలు సమస్యలను పరిష్కరించటానికి జిల్లా పోలీస్ కార్యాలయం నందు, జిల్లా ఎస్పీ గ్రీవెన్స్-డే ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పోలీస్ సిబ్బంది పాల్గొని వారికి ఉన్న సమస్యలను ఎస్పీ కి స్వయంగా విన్నవించుకున్నారు. పోలీస్ సిబ్బంది విన్నవించుకున్న సమస్యలను ఎస్పీ కూలంకుషంగా విని, విన్నపాలను పరిశీలించి సత్వర పరిష్కారంకు అవకాశం వున్న సమస్యలను వెంటనే పరిష్కరించినారు. మిగిలిన సమస్యలను త్వరలోనే పరిష్కారం చూపుతామని పోలీస్ సిబ్బందికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సిసి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

# మట్టి వినాయక ప్రతిమల పంపిణి



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): శనివారం జరుపుకోనున్న వినాయక చవితి పర్వదినం సందర్భం గా పలు చోట్ల శుక్రవారం వినాయక ప్రతిమల పంపిణి కార్యక్రమం జరిగింది. భీమిలి న్యాయవాదుల సంఘము ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ఆవరణలో జరిగిన కార్యక్రమం లో పాల్గొన్న న్యాయమూర్తి నాగేశ్వరరావు కక్షిదారులకు, కోర్టు సిబ్బందికి, న్యాయవాదులకు వినాయక ప్రతిమలను పంపిణి చేసారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ హిందువుల తొలిపండుగ అయినా వినాయక చవితి ని జరుపుకొని ఆ విఘ్ననాథున్ని ఆరాధించడం వల్ల అన్ని కష్టాలు తొలగి ప్రజలు సుఖ సంతులతో కలిసిమెలసి మెలుగుతారని అన్నారు. కార్యక్రమం లో న్యాయవాదుల సంఘము అధ్యక్షులు ఎం వి పార్వతీశం, కోశాధికారి ముమ్మిడిశెట్టి సునీల్, న్యాయవాదులు పి వెంకటేశ్వరరావు, బాల భాస్కర రావు, ఏపిపి రవి, వాణి తదితరులు పాల్గొన్నారు.

**అయ్యప్ప స్వామి సేవా సంఘము ఆధ్వర్యంలో :** భీమిలి వీరాంజనేయ అయ్యప్ప స్వామి సేవా సంఘము ఆధ్వర్యంలో స్థానిక గంటస్థంభం వద్ద జరిగిన కార్యక్రమం లో పాల్గొన్న భీమిలి వర్తకసంఘము ప్రతినిధి జివిఎల్ శాస్త్రి ( పండు)సేవా సంఘము అధ్యక్షులు కొమ్మినేని ఎర్రినాయుడు లు భక్తులకు వినాయక ప్రతిమలను పంపిణి చేసారు. కార్యక్రమం లో సంఘం ఉపాధ్యక్షులు కదిరి జగన్నాథం, ప్రధాన కార్యదర్శి మొకర నర్సింగరావు, కంటుభుక్త ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

| | |
|---|---|
| శనివారం 07 -09-2024<br>క్రోధి నామ సంవత్సరము<br>దక్షిణాయణం, వర్షరుతువు<br>భాద్రపద మాసం | |
| తిథి | : బ. చవితి ప. 01.51 |
| నక్షత్రం | : చిత్త ఉ. 10.27 |
| వర్జ్యం | : సా. 04.35 ల 06.20 |

## వ్యక్తిత్వ వికాస ప్రేరణసదస్సు లో పాల్గొన్న అంబేద్కర్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రీ సత్యసాయి విద్యావిహార్ రామకృష్ణపురము నందు శ్రీ బి.ఆర్ అంబెడ్కర్ యూనివర్సిటీ విశ్రాంత వైస్ ఛాన్సలర్ శ్రీ హనుమంతు లజపతిరాయ్ ఈరోజు వ్యక్తిత్వవికాస ప్రేరణ తరగతి నిర్వహించి విద్యార్థులలో దాగివున్న ప్రజ్ఞపాటవాలు పైకి తీసే ప్రయత్నం చేసి సఫలీకృతులు అయ్యారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ మల్లా రామేశ్వరరావు, ప్రిన్సిపాల్ ప్రీతీచౌదరి, తాళాసు శ్రీను, జామి శ్రీను, గొర్లె నాగేశ్వరరావు, క్రిష్ణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలను పూజిద్దాం

పర్యావరణాన్ని కాపాడుదాం. ఫార్మాసిటీ లారస్ ల్యాబ్స్



పరవాడ, (విశాఖ సమాచారమ్): మట్టి విగ్రహలను పూజిద్దాం పర్యావరణం కాపాడుదాం అనే నినాదంతో ప్రతి ఏడాది వినాయకచవితి సందర్భంగా ఫార్మాసిటీ లారస్ లాబ్స్ వారు పరవాడ మండల గ్రామాల ప్రజలను చైతన్యము చేస్తూ మట్టి వినాయకుని ప్రతిమలను శుక్రవారం పంపిణీ చేశారు..ఈ ఏడాది లారస్ లాబ్స్ వారు సుమారు 20,000 విగ్రహలను కంపనీ ఉద్యోగులకు, పరవాడ, సినిమాహల్ జంక్షన్,జెఎన్ఆర్ కాలనీ, గొర్లివానిపాలెం, లంకెలపాలెం, ఫార్మాసిటీకాలనీ, కూర్మన్నపాలెం, అచ్యుతపురం ఏరియాలో పంపిణి చేపట్టారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ ప్రతినిధులు చావా రామకృష్ణ, పిల్లా జగదీష్,చుక్కా రవి కుమార్, హరి, జాన్,రామారావు,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ ని మర్యాదపురకంగా కలిసిన పాలకొండ సబ్ కలెక్టర్



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ సబ్ డివిజన్ సబ్ కలెక్టర్ గా భాద్యతలు చేపట్టిన సి. యశ్వంత్ కుమార్ రెడ్డి,ఐఎఎస్ శుక్రవారం నాడు పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఐపిఎస్ ని జిల్లా పోలీస్కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేసారు.

# ఏ ఆకు ఏ రోగాన్ని తగ్గిస్తుంది

## స్వామి పూజకు ఉపయోగించే ప్రతి ఆకూ ఔషధమే

మనది ప్రకృతిని పూజించే గొప్ప సంస్కృతి. మనం చేసుకునే ఏ పండుగైనా ప్రకృతిలో భాగమే. వినాయకచవితి కూడా అలాంటిదే. సాధారణంగా దేవతా విగ్రహాలను, పటాలను పూలతో అలంకరిస్తారు. కానీ.. గణపతి విగ్రహాన్ని మాత్రం తొమ్మిది రోజులపాటు అనేక రకాల ఆకులతో అలంకరిస్తారు. ఇది గణేశుడి పూజలో స్పెషల్. స్వామి పూజకు ఉపయోగించే ప్రతి ఆకూ ఔషధమే.

వేల సంవత్సరాల క్రితమే మన పూర్వీకులు ఆరోగ్యాన్ని కాపాడే దివ్యౌషధాల గురించి చెప్పారు. ఆరోగ్యానికి ఏ చెట్టు ఎలా ఉపయోగపడుతుందో వివరించారు. అందుకే మన పెద్దలు పూజల్లో ఆ ఔషధ ఆకులను వాడతారు. తొమ్మిది రోజులు పూజలు చేసిన తర్వాత వాటిని వినాయకుడి విగ్రహంతోపాటు చెరువులో నిమజ్జనం చేస్తారు. ఆ ఆకులకు ఉన్న ఔషధ గుణాల వల్ల ఆ నీరు శుభ్రం అవుతుంది. వర్షాకాలం జూన్, జూలై, ఆగస్టులో వానలు ఎక్కువగా కురుస్తాయి. వాగులు, వంకలు పొంగి వరద నీరు చెరువుల్లో చేరుతుంది. అప్పుడు చెరువులో నీళ్లు కలుషితం అవుతాయి.



అప్పుడు ఈ ఆకులు చెరువులో వేయడం వల్ల నీళ్లలో ఉండే హానికారక క్రిములు చనిపోతాయని పెద్దలు చెబుతుంటారు.

**దూర్వాయుగ్మం (గరిక)** :వినాయకుడి పూజలో ఇది చాలా ముఖ్యమైనది. ఇది ముక్కు, చర్మ, ఉదర వ్యాధులను, దద్దుర్లను, మూత్రనాళంలో మంటను తగ్గిస్తుంది. మొలల నివారణకు మంచి ఔషధం.

**మాచీపత్రం (మాచిపత్రి)** :కంటి, చర్మ వ్యాధులను తగ్గిస్తుంది. దద్దుర్లు, తలనొప్పి, వాతం నొప్పులకు ఔషధంలా పని చేస్తుంది.

**బిల్వపత్రం (మారేడు)** :పవిత్రమైన ఈ పత్రం జిగట విరేచనాలు, జ్వరం, మధుమేహం, కామెర్లు, నేత్ర వ్యాధులు, శరీర దుర్గంధం తగ్గిస్తుంది.

**బృహతీ పత్రం (వాకుడాకు)** :ఇది దగ్గు, జలుబు, జ్వరం, అజీర్ణం, మూత్ర వ్యాధులను, కంటి వ్యాధులను నయం చేస్తుంది.

**బదరీ పత్రం (రేగు)** :జీర్ణకోశ వ్యాధులు, రక్త సంబంధ వ్యాధులు తగ్గిస్తుంది. చిన్నపిల్లల్లో రోగ నిరోధకశక్తి పెంచుతుంది.

**దత్తూర పత్రం(ఉమ్మెత్త)** :ఇది విషం లాంటిది. దీంతో చాలా జాగ్రత్తగా ఉండాలి. సెగ గడ్డలు, స్తన వాపు, పేను కొరుగుడు, ఒంటి నొప్పులు, శ్వాసకోశ వ్యాధులు, రుతు సంబంధిత సమస్యలు నివారిస్తుంది.

**అపామార్గ పత్రం (ఉత్తరేణి)** :ఇది పళ్ళు తోముకోవడానికి, పిప్పళ్లు, చెవిపోటు, మొలలు, గడ్డలు, అతి ఆకలి, జ్వరం, మూత్ర పిండాల్లో రాళ్లు తగ్గించడానికి ఉపయోగపడుతుంది.

**తులసీ పత్రం(తులసి)** :లక్ష్మీ స్వరూపంగా కొలుస్తారు. ఎంతో పవిత్రమైన చెట్టుగా భావిస్తారు. దీని ఆకు దగ్గు, జలుబు, జ్వరం, చెవిపోటు, పన్ను నొప్పి, తుమ్ములు, చుండ్రు, అతిసారం, గాయాలను తగ్గిస్తుంది. ముఖ సౌందర్యం, వ్యాధి నిరోధక శక్తి, జ్ఞాపక శక్తిని పెంచుతుంది.

**చూత పత్రం (మామిడాకు)** :క్రిమి కీటకాలను నివారిస్తుంది. రక్త విరోచనాలు, చర్మ వ్యాధులకు ఇది దివ్య ఔషధం.

**కరవీర పత్రం (గన్నేరు)** :ఇది కణుతులు, తేలు కాటు, విష కీటకాల కాట్లు, దురద, కళ్ల సంబంధ వ్యాధులు, చర్మ వ్యాధులు తగ్గిస్తుంది.

**విష్ణుక్రాంత పత్రం (విష్ణు కాంత) :** ఇది జ్వరం, కఫం, దగ్గు, ఉబ్బసం తగ్గడానికి, జ్ఞాపకశక్తి పెరగడానికి ఉపయోగపడుతుంది.

**దాడిమీ పత్రం (దానిమ్మ)** :ఇది విరోచనాలు, అతిసారం, దగ్గు, కామెర్లు, మొలలు, ముక్కు నుంచి రక్తం కారడం, కళ్ల కలకలు, గొంతు నొప్పి, చర్మ వ్యాధులు లాంటి సమస్యలు తగ్గిస్తుంది.

**దేవదారు పత్రం(దేవదారు)** :ఈ ఆకు అజీర్తి, పొట్ట సంబంధ వ్యాధులు, చర్మ వ్యాధులు, కంటి వ్యాధులు తగ్గిస్తుంది.

**మరువక పత్రం (మరువం)** :సువాసనలు వెదజల్లే పత్రం ఇది. జీర్ణశక్తి, ఆకలి పెంచుతుంది. జుట్టు రాలడం, చర్మ వ్యాధులు తగ్గిస్తుంది.

**సింధూర పత్రం (వావిలి)** :ఇది జ్వరం, తలనొప్పి, కీళ్ల నొప్పులు, గాయాలు, చెవిపోటు, మూర్ఛ వ్యాధి, ప్రసవం తర్వాత వచ్చే సమస్యలను దూరం చేస్తుంది.

**శమీ పత్రం(జమ్మి ఆకు)** :ఇది కఫం, మూల వ్యాధి, కుష్టు వ్యాధి, అతిసారం, దంత వ్యాధులు నివారించడానికి ఉపయోగపడుతుంది.

**జాజీ పత్రం (జాజి ఆకు)** :వాతం నొప్పులు, జీర్ణాశయ, మలాశయ వ్యాధులు, నోటి పూత, దుర్వాసన, కామెర్లు, చర్మ వ్యాధులను తగ్గిస్తుంది.

**గండకీ పత్రం(దేవ కాంచనం)** :ఇది మూర్ఛ వ్యాధికి మంచి మందు. కఫం, పొట్ట సంబంధ వ్యాధులు, నులి పురుగులను నివారిస్తుంది.

**అశ్వత్థ పత్రం (రావి ఆకు)** :మల బద్ధకం, వాంతులు, మూత్ర నాళ సంబంధిత వ్యాధులు, జ్వరాలు నివారిస్తుంది. జీర్ణశక్తి, జ్ఞాపకశక్తి పెంపొందిస్తుంది.

**అర్జునపత్రం(తెల్ల మద్ది)** :చర్మ వ్యాధులు, కీళ్ల నొప్పులు, మలాశయ సమస్యలు, గుండె జబ్బుల నివారణకు ఉపయోగపడుతుంది.

**అర్క పత్రం (జిల్లేడు) :** సెగగడ్డలు, కీళ్ల నొప్పులు, చెవిపోటు, కోరింత దగ్గు, దంతశూల, విరేచనాలు, తిమ్మిర్లు, బోదకాలు తగ్గించడానికి ఉపయోగపడుతుంది.

విశాఖ సమాచారమ్

శనివారం 07-09-2024

# బుడమేరు చరిత్ర

ఎక్కడో ఖమ్మం కృష్ణా జిల్లాల సరిహద్దులలో కొండప్రాంతలలో పుట్టిన బుడమేరు..

ఎ. కొండూరు,మైలవరం,జి.కొండూరు మండలాల గుండా విజయవాడ సింగ్ నగర్ ప్రాంతంలోకి ప్రవహిస్తుంది..

బుడమేరుకి రెడ్డిగూడెం నుండి కోతుల వాగు,జి.కొండూరు మండల గంగినేని నుండి పులివాగు,మునగపాడునుండి బీమ్ వాగు, మాధవరం నుండి లోయవాగు,గడ్డమణుగు లోయప్రాంతం నుండి దొర్లింతలవాగు ఉపవాగులుగా ఉన్నాయి..

సరిగ్గా 20ఏళ్ల తర్వాత విజయవాడ నగరం ముంపుకు గురైంది. వాగులు, వంకలు అక్రమణకు గురైతే ప్రకృతి కన్నెర చేస్తుందని మరోసారి రుజువైంది. 20ఏళ్ల క్రితం చేపట్టిన ఆపరేషన్ కొల్లేరు అర్థాంతరంగా నిలిచిపోవడంతో దానికి మూల్యం నేడు చెల్లించుకుంటున్నారు. 20ఏళ్లలో విజయవాడ నగరం ఊహించని వేగంగా విస్తరించడం, బుడమేరు ప్రవాహ మార్గాన్ని కబ్జా చేయడమే ప్రస్తుత విజయవాడ నగరానికి పక్కగా ప్రవహించే కృష్ణానదికంటే నగరం మధ్యలో ప్రవహించే బుడమేరుతో దశాబ్దాలుగా దానికి ముప్పు పొంచి ఉంది.2005లో చివరి సారి బుడమేరు బెజవాడ పుట్టిముంచింది. 2005 సెప్టెంబర్‌లో వచ్చిన భారీ వర్షాలతో నగరం అతలాకుతలమైంది. విజయవాడ మూడొంతులు ముంపుకు గురైంది. వరదల కారణంగా విజయవాడలో కార్పొరేషన్ ఎన్నికలు సైతం వాయిదా పడ్డాయి. దీనికి ప్రధాన కారణం బుడమేరు ఉగ్రరూపంతో ప్రవహించడమే. రికార్డు స్థాయిలో ఎగువున ఖమ్మం జిల్లా నుంచి వరద ప్రవాహం పోటెత్తడంతో అదంతా విజయవాడను ముంచెత్తింది.

ఖమ్మం జిల్లాలో పుట్టే బుడమేరు ఏటా సాధారణ సీజన్‌లో గరిష్టంగా 11వేల క్యూసెక్కుల ప్రవాహంతో ప్రవహిస్తుంది. 2005లో అది 70వేల క్యూసెక్కులకు చేరింది. బుడమేరు ప్రవాహాన్నినియంత్రించడానికి వెలగలేరు వద్ద ఓ రెగ్యులేటర్‌ను కూడా 70వ దశకంలో నిర్మించారు. వెలగలేరు మీదుగా ఇబ్రహీంపట్నం, గొల్లపూడి, విజయవాడ రూరల్ మీదుగా నగరంలోకి ఇది ప్రవేశిస్తోంది.

2005లో వచ్చిన వరదలకు కారణాలను వివరిస్తూ దేవినేని ఉమామహేశ్వరరావు ,సీపీఐ అనుబంధ రైతు సంఘం నాయకుడు కొల్లి నాగేశ్వరరావు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. బుడమేరు ముంపుకు శాశ్వత పరిష్కారం చూపకపోతే కృష్ణా జిల్లాకు ఎప్పటికీ ముంపు పొంచి ఉంటుందని ఆందోళనకు దిగడంతో ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి స్వయంగా విజయవాడ వచ్చారు. విజయవాడలో ఉన్న వరద పరిస్థితి మొత్తాన్ని ఇరిగేషన్ అధికారులు సీఎంకు వివరించారు. బుడమేరు ప్రవాహాన్ని కట్టడి చేయాలంటే దానిని మళ్లించడం ఒక్కటే మార్గమని భావించారు.

పోలవరం ప్రాజెక్టులో భాగంగా గోదావరి జలాలను కుడి కాల్వ ద్వారా కృష్ణా నదిలో కలిపే డిజైన్ అప్పటికే ఖరారైంది. బుడమేరు ప్రవాహానికి దిగువన పోలవరం కుడికాల్వ కృష్ణానదిలో గుర్తించి అలైన్‌మెంట్‌లో మార్పులు చేయాలని అధికారులకు నాటి సీఎం వైఎస్సార్ సూచించారు. విజయవాడ ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు బుడమేరు మలుపులు సరి చేసి నీటి ప్రవాహం నేరుగా కొల్లేరుకు చేరేలా చూస్తామని, వరదల్లో నీటి ప్రవాహం వెనక్కి ఎగదన్నకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

పోలవరం కుడి కాల్వ నిర్మాణంలో భాగంగా 2007-08 నాటికి బుడమేరు దిగువ ప్రవాహాన్ని కుడి కాల్వలోకి మళ్లించారు. కొత్తగా మరో కాల్వను తవ్వకుండా విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్ నుంచి వచ్చే జలాలను కృష్ణా నదిలో కలిపే కాల్వలోకి మళ్ళించారు.ఇక్కడే సాంకేతికంగా ఓ సమస్య తలెత్తింది. పోలవరం కుడి కాల్వను గరిష్టంగా 37,500 క్యూసెక్కుల ప్రవాహం ఉండేలా డిజైన్ చేశారు.

విటిపిఎస్ మీదుగా ప్రవహించే కాల్వలకు అంత సామర్థ్యం లేదు. వాటిని వరద ప్రవాహానికి అనుగుణంగా పెంచాలని ప్రతిపాదనలు ఉన్నా, థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లోపల కాల్వలను విస్తరించే పరిస్థితి లేకపోవడంతో బుడమేరు వరద ప్రవాహానికి అనుగుణంగా కాల్వల సామర్థ్యం పెరగలేదనే వాదన ఉంది. దీనికి తోడు కృష్ణానది ముఖ ద్వారంలో ఉన్న నిర్మాణాలు కూడా వరద ప్రవాహాన్ని నిరోధిస్తున్నాయనే విమర్శలు ఉన్నాయి.

విటిపిఎస్ నుంచి కృష్ణా నదిలోకి బుడమేరు వరద నీరు చేరాలంటే కృష్ణానదిలో నీటి మట్టం తగిన స్థాయిలోఉండాలి. కృష్ణా నదిలో ఎగువ నుంచి వరద కొనసాగే సమయంలో బుడమేరు నుంచి వచ్చే వరద ప్రవాహం నదిలోకి చేరదు. అదే సమయంలో పోలవరం కుడి కాల్వ నుంచి నీటి విడుదల కొనసాగితే వరద ప్రవాహం దిగువన విజయవాడ వైపే వెళ్లాల్సి ఉంటుంది.

**20ఏళ్ల నిర్లక్ష్యానికి మూల్యం....**

20ఏళ్ల క్రితం వచ్చిన వరదల్లో విజయవాడ నగరంలో న్యూ రాజరాజేశ్వరి పేట, సింగ్‌నగర్, పాయకాపురం, కండ్రిక ప్రాంతాలు ముంపుకు గురయ్యాయి. రోజుల తరబడి ప్రజలు వర్షపు నీటిలో చిక్కుకుపోయారు. బుడమేరుకు వెలగలేరు రెగ్యులేటర్ దిగువన మళ్లింపు చేపట్టగానే విజయవాడకు వరద ముంపు తప్పిపోయింది.

2008 నుంచి విజయవాడ రూరల్ మండలంలో వేగంగా నిర్మాణాలు విస్తరించాయి. రాష్ట్ర విభజన తర్వాత ఏకంగా నగరంలో మరో కొత్త ప్రాంతాలు ఏర్పడ్డాయి. విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం పరిధిలో న్యూ రాజరాజేశ్వరిపేట ఎక్స్‌టెన్షన్, నందమూరి నగర్ వంటి ప్రాంతాలు విస్తరించాయి. అంతకు ముందు అదంతా బుడమేరు పరివాహక ప్రాంతమనే సంగతిని పూర్తిగా విస్మరించారు.

2005లో చేపట్టిన బుడమేరు డైవర్షన్ పనులు పూర్తిగా అటకెక్కిన సంగతి కూడా ప్రజా ప్రతినిధులు విస్మరించారు. బుడమేరు ప్రవాహం విజయవాడ నగరంలోకి రాకుండా ఏర్పాటు చేసిన కరకట్టను 2008 నుంచి పూర్తిగా ధ్వంసం చేసి ఇళ్ల నిర్మాణం చేపట్టారు. ఈ కరకట్ట ఇప్పుడు ఆనవాళ్లు కూడా లేకుండా పోయింది. సుందరీకరణ పేరుతో నగరానికి రక్షణగా ఏర్పాటు చేసిన వ్యవస్థల్ని రాజకీయ నాయకులు యథేచ్ఛగా ధ్వంసం చేశారు. కాలనీలకు కాలనీలను విస్తరించి నివాస ప్రాంతాలను విస్తరించడంలో 2009 నుంచి విజయవాడలో ఎన్నికైన ఎమ్మెల్యేలు కీలక పాత్ర పోషించారు. కాంగ్రెస్,వైసీపీలకు ఇందులో ఎక్కువ భాగస్వామ్యం ఉంది.

బుడమేరు ఉగ్రరూపం దాల్చినపుడు నీటి ప్రవాహానికి అనుగుణంగా పలు చోట్ల మలుపులు ఏర్పడ్డాయి. రెండు, మూడు దశాబ్దాల క్రితం నాలుగైదేళ్ల క్రితం బుడమేరుకు వరదలు వచ్చినా పంట పొలాలు మాత్రమే నీట మునిగేవి. బుడమేరు ప్రవాహంలో ఉన్న మలుపులు నీటి సహజ ప్రవాహ వేగాన్ని తగ్గించి ఊళ్లను ముంచెత్తుతున్నాయని, విజయవాడ, నిడమానూరు ప్రాంతాల్లో ఉన్న "యూ " టర్నింగ్‌లను సవరించాలని 20ఏళ్ల క్రితమే ఇరిగేషన్ శాఖ ప్రతిపాదించింది.

బుడమేరును ఆక్రమణల నుంచి విడిపించి దాని గరిష్ట సామర్థ్యానికి అనుగుణంగా విస్తరించాలని ప్రతిపాదించారు. విజయవాడ మార్కు రాజకీయం ఆ పనుల్ని అడ్డుకుంది. ఇళ్లను తొలగిస్తే ఊరుకోమని హెచ్చరించడంతో ప్రభుత్వం కూడా వదిలేసింది. ఇదే అదనుగా బుడమేరును యథేచ్ఛగా ఆక్రమించేశారు. ఇక విటిపిఎస్ నుంచి ప్రవహించే వరద ప్రవాహ మార్గంలో ఉన్న నిర్మాణాలు కూడా విజయవాడ ముంపుకు కారణమవుతున్నాయి. వాటిని సరిచేసే సంకల్పం ఏ పార్టీకి లేకపోవడమే ప్రస్తుత పరిస్థితి కారణమైంది.

ప్రపంచంలోనే అతిపెద్ద మంచి నీటి సరస్సుకు నీటిని అందించే నీటి వనరుల్లో బుడమేరు ఒకటి, పశ్చిమగోదావరిలో తమ్మిలేరు, ఎర్రకాల్వలతో పాటు కృష్ణాలో బుడమేరు కొల్లేరుకు ప్రధాన నీటి వనరుగా ఉంటుంది.

---

BEFORE THE HONOURABLE DISTRICT
CONSUMER DISPUTE REDRESSAL COMMISSION
AT VISAKHAPATNAM
IA 402 / 2023 in C. C. No. / 2023

Between:
Pappala (Mollati) Sravanisandhya Rani and another ....Complainants
And
M/s Suraksha Health Park Hospital, rep by its Managing Director, Dr. Boddepalli Raghu, Visakhapatnam-18 and another
..Opposite Parties

**To, R 2)** M/s Suraksha Health Park Hospital, rep by its Consultant In- Charge, D. Atchiyya Naidu, D.No.38-40-42/2, 104 area, Hanuman Temple, Main Road, Marripalem, Visakhapatnam. 18.

**NOTICE**

Please take notice that the above named complainant filed above 1A 402/2023 in CC /2023 against you and another and the matter is posted to 13-09-2024.

Therefore you are requested to appear in the above commission on 13-09-2024 at 10:30 AM either in person or through an Advocate, falling which the matter will be decided ex-parte.

Visakhapatnam
Date: 06-07-2024

AVCN NAGESWARA RAO
ADVOCATE FOR THE COMPLAINANT

---

# భోగాపురం విమానాశ్రయం 40 శాతం పనులు పూర్తి



**విజయనగరం:** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ పనులు శర వేగంగా జరుగుతున్నాయని కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చెప్పారు. ఇప్పటికే 40 శాతం పనులు పూర్తి అయ్యాయని, విమానాశ్రయ నిర్మాణాన్ని ఆరు నెలల ముందే పూర్తి చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఎయిర్పోర్ట్ నిర్మాణ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. పనుల స్థితిగతుల గురించి అధికారులను, జిఎంఆర్ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. రన్ వే, టెర్మినల్ భవనం, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కింజరాపు విలేకరులతో మాట్లాడుతూ, 2026 జూన్ నాటికి భోగాపురం విమానాశ్రయాన్ని పూర్తిచేసి, ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఎయిర్పోర్ట్ నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తో పాటు జిల్లా యంత్రాంగం, స్థానికులు నుంచి కూడా సంపూర్ణ సహకారం అందుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్ఫూర్తితో ప్రతినెలా విమానాశ్రయ నిర్మాణాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. గత నెలలో పరిశీలించే సమయానికి సుమారు 36% పనులు జరిగాయని, ప్రస్తుతం దాదాపు 40 శాతం వరకు పూర్తి కావస్తున్నాయని తెలిపారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో, అత్యాధునిక నమూనా తో ఈ ఎయిర్పోర్ట్ నిర్మాణం జరుగుతోందన్నారు. భూములు ఇచ్చిన నిర్వాసితులకు అన్నివిధాలా న్యాయం చేసేందుకు తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని అన్నారు. ఎయిర్పోర్ట్ పూర్తి అయితే ఉత్తరాంధ్ర ఎంతో అభివృద్ధి చెందుతుందనీ, ప్రపంచం నలుమూలల నుంచీ ఇక్కడ ఉద్యోగాలు చేసేందుకు తరలి వస్తారని చెప్పారు. దేశంలో పౌర విమానయాన రంగం శరవేగంగా అభివృద్ధి చెందుతుందనీ, పదేళ్ళ క్రితం 74 ఎయిర్పోర్ట్ లు ఉండగా, ప్రస్తుతం 157 కి పెరిగాయని చెప్పారు. భవిషత్ లో వీటి సంఖ్య 400 కు చేరుతుందని తెలిపారు. విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతగానో కృషి చేస్తున్నారని చెప్పారు. ఆయన మొదటి రోజు నుంచే కలెక్టరేట్ ను క్యాంప్ ఆఫీసు గా చేసుకొని సహాయ చర్యలను పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. ప్రకృతి విపత్తులను కూడా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన రెడ్డి బాధ్యతా రహితంగా, రాజకీయం చేస్తున్నారని అన్నారు. నష్టాన్ని అంచనా వేసిన వెంటనే, వరద బాధితులను ఆదుకునేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని రామ్మోహన్ నాయుడు అన్నారు.

ఈ పర్యటనలో ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, నెల్లిమర్ల శాసన సభ్యురాలు లోకం నాగ మాధవి, జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఎస్పీ వకుల్ జిందాల్, జిఎంఆర్ సీఈవో మనోమే రాయ్, సిడివో ఎం. కోటేశ్వరరావు, ఆర్డిఓ ఎంవి సూర్యకళ, తహసీల్దార్ సురేష్, ఇతర అధికారులు, జిఎంఆర్, ఎల్ అండ్ టి సంస్థల ప్రతినిధులు, టీడీపి నాయకులు పాల్గొన్నారు.

# గడప గడపకు కషాయాలు పంపిణీ



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలం దుగ్గేరు యూనిట్ అలగురువు గ్రామంలో జిల్లా ప్రాజెక్ట్ అధికారి పి. షణ్ముఖరాజు అదేశాలు మేరకు వ్యవసాయ పద్ధతిలో సాగు చేస్తున్న రైతులకు గడప గడపకు వెళ్లి కషాయాలు పంపిణీ చేయడం జరిగింది. యూనిట్ ఇంచార్జి ఉర్లక నాగార్జున మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితిలో పంటలకు పురుగులు, తెగుళ్ల ఆశించే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ముందు జాగ్రత్త చర్యగా, ఎటువంటి ఖర్చు లేకుండా సహజ సిద్ధంగా తయారు చేసిన దశపర్ని, వావిలాకు, నీమాస్త్రం కషాయాలు రైతుల ఇంటి వద్దకు వెళ్లి ఇచ్చి, వాటిపై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. ఈ విధంగా యూనిట్ మొత్తం పంపిణీ చేసేందుకు మా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సంసిద్ధంగా ఉన్నామని, రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసీఆర్పీలు దీసరి వెంకటరావు, సీదరపు పాపారావు, రైతులు సీదరపు గాసి, చోడిపల్లి భీమా పాల్గొన్నారు.

# విద్యతో పాటు విద్యార్థులకు క్రీడలకు సమయం కేటాయించాలి



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రం లో వివిధ ప్రభుత్వ ప్రయివేట్, కార్పోరేట్ పాఠశాలల్లో విద్య తోపాటు విద్యార్థులకు క్రీడా సమయం కేటాయించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం కోరారు. ఏపీ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్, జిల్లా విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో భీమిలి గల్లీ రోడ్ వద్ద గల కేథరిన్ విద్యా సంస్థ లో సమావేశ మందిరం లో భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల్లో గల ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యం, ప్రిన్సిపాల్స్ కు శుక్రవారం బాలల హక్కులపై అవగహన కార్యక్రమం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన కమిషన్ సభ్యులు సీతారాం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, జాతీయ, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ లు ఏకైక లక్ష్యం తో పాఠశాలల్లో విద్యార్థుల మానసిక వికాసానికి తోడ్పడే క్రీడల ప్రాధాన్యత పెంపొందించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. బాలల పై లైంగిక వేధింపులు, వాటి నిర్మూలన, ఆడపిల్లల ఋతుస్రావం సమయం లో మానసిక వత్తిడి లేకుండా ఆరోగ్య సూత్రాల అమలు, బాలల హక్కుల చట్టాల పై అవగాహన తదితర అంశాలపై విద్యార్థులుఫిర్యాదులు చేసేందుకు ప్రతి పాఠశాల లో ఫిర్యాదుల పెట్టెలు ఏర్పాటు చేయాలని ఆయన విద్యాసంస్థలకు సూచించారు. కార్యక్రమం లో బాలిక అభివృద్ధి అధికారిణి డాక్టర్ ఖలీషా బేగం, భీమిలి, పద్మనాభం మండలాల విద్యాశాఖాధికారులు శివరాణి, రమణ, మానసిక వేత్త ఎం వంశీ గ్రీన్ ఎంబసీ వ్యవస్థాపకులు ఉమారాజ్, భీమిలి ఐసిడిఎస్ పిఓ శ్రీదేవి, అధికారులు, వివిధ పాఠశాల ల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

# నులి పురుగుల నిర్మూలనకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ



**విజయనగరం:** జాతీయ నులి పురుగుల నిర్మూలనా కార్యక్రమం లో భాగంగా ఈ నెల 17 న అల్బెండజోల్ మాత్రలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. ఈ మాత్రలు 1 నుండి 19 ఏళ్ళ మధ్య ఉన్నఅందరి పిల్లలకు వేయడం జరుగుతుందని తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ మాత్రల పంపిణీ పై సమావేశం నిర్వహించారు. పాఠశాలల్లో నమోదు కాని పిల్లలకు , కిషోర బాలలకు , అంగన్వాడీ పిల్లలకు, అన్ని పాఠశాలాల్లో , కళాశాలల్లో , వసతి గృహాలలోని పిల్లలకు, వసతి గృహాలలో వంట చేసే వారు కూడా ఈ మాత్రలు తప్పనిసరిగా వేయించాలని తెలిపారు. ఏ ఒక్కరైన 17 న వేసుకొనక పోతే మరల 20 వ తేదీన కూడా వేస్తారని, ఈ మాత్రలు భోజనం చేసిన అర గంట తర్వాత వేసుకోవాలని తెలిపారు. ఈ మాత్రలు వేసుకొన్న తర్వాత కొంచం వికారం, వంతులు, నీరసం వంటివి వస్తే రావచ్చునని, అయితే కొద్దిసేపటికే తగ్గిపోతుందని, కంగారు పడవలసిన అవసరం లేదని తెలిపారు. మాత్రల వినియోగం పై విస్తృతంగా ప్రచారం గావించాలని, ఐ.సి.డి.ఎస్ ద్వారా, డి.ఈ.ఓ , డి.ఆర్.డి.ఎ ల ద్వారా గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం జరిగేలా చూడాలని ఆయా అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా నులిపురుగుల నివారణ పై పోస్టర్లు ను ఆవిష్కరించారు. ఈ సమావేశం లో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.భాస్కర రావు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.అప్పల నాయుడు, రాష్ట్రీయ బాల స్వస్త్ కార్యక్రమం జిల్లా కో ఆర్డినేటర్ డా.సుబ్రహ్మణ్యం, డి.పి.ఓ శ్రీధర్ రాజా, ఐ.సి.డి.ఎస్.పి.డి శాంతకుమారి, జిల్లా విద్యా శాఖాధికారి ప్రేమ కుమార్, ఆర్.ఐ.ఓ భీమ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో వాయు కాలుష్య నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖ నగరంలో వాయు కాలుష్యం మానవుల ఆరోగ్యంపై, జీవన విధానంపై ప్రభావితం కలిగిస్తుందని, వాయు కాలుష్యం నియంత్రణపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని జివిఎంసి అదనపు కమీషనర్ డి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో జివిఎంసి మరియు కాలుష్య నియంత్ర మండలి సంయుక్తంగా వాయు కాలుష్య నియంత్రణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా జివిఎంసి అదనపు కమీషనర్ మాట్లాడుతూ వాయు కాలుష్య నియంత్రణకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, పరిశ్రమలు నగర వాయు కాలుష్య నియంత్రణ కొరకు ప్రత్యేక నివారణ చర్యలు చేపట్టాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. అనంతరం ప్రధాన ఇంజనీరు వినయ్ కుమార్ మాట్లాడుతూ సెప్టెంబర్ 7వ తేదీ అంతర్జాతీయ క్లీన్ హెయిర్ ఫర్ బ్లూ స్కైస్ దినోత్సవం సందర్భంగా గాలిలో కాలుష్యాన్ని నియంత్రించుటకు అవసరమగు చర్యలను జివిఎంసి మరియు కాలుష్య నియంత్రణ మండలి సంయుక్తంగా చేపడుతుందన్నారు. అందుకు నివాసిత సంక్షేమ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవోల సహకారంతో వాయు కాలుష్య నియంత్రణకు కృషి చేస్తున్నామని తెలిపారు. పరిశ్రమలు, పెరుగుతున్న జనాభా కారణంగా, వాహనాలు వినియోగం అధికంగా ఉన్న దృష్ట్యా అందుకు తగిన విధంగా ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలన్నారు. అలాగే విద్యుత్ వాహనాలు వినియోగం ద్వారా వాయు కాలుష్యాన్ని నియంత్రించవచ్చునని తెలిపారు.

తదుపరి కృష్ణ యూనివర్సిటీ వైస్సార్ ప్రొఫెసర్ ఎస్ రామకృష్ణ, ఆంధ్ర యూనివర్సిటీ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ఎస్.బాలప్రసాద్, ఆంధ్ర ప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు రామచంద్రం మూర్తి, ఎస్.ఆర్.యు. ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్ రాజమణి తదితరులు గాలి కాలుష్య నియంత్రణకు చేపట్టవలసిన చర్యలపై ప్రసంగించారు.

# మట్టి గణపతిని పూజిద్దాం... పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**విజయనగరం:** మట్టి గణపతిని పూజించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పిలుపునిచ్చారు. వివిధ రకాల రసాయనాలను పూసి, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాల స్థానంలో నీటిలో సులభంగా కరిగిపోయే మట్టి విగ్రహాలను మాత్రమే పూజించాలని ఆయన కోరారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టరేట్ వద్ద జిల్లా కలెక్టర్ అంబేద్కర్ శుక్రవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వినాయక విగ్రహాల అలంకరణలో రసాయనాల బదులు సహజమైన రంగులనే వాడాలని, తయారీలో, అలంకరణలో, పూజలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్, థర్మాకోల్ వాడొద్దని సూచించారు. మట్టి విగ్రహాలను వాడటం వల్ల, అవి పర్యావరణానికి హాని చేయకుండా, నీటిలో సులువుగా కరిగిపోతాయని చెప్పారు. మన భవిష్యత్ తరాల శ్రేయస్సు కోసం ప్లాస్టిక్ వాడకాన్ని విడనాడాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో సుమారు 8 వేల మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేశామని తెలిపారు. విజయనగరంలో ఆరు చోట్ల, గజపతినగరం, బొబ్బిలిలో కూడా మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎస్‌డి అనిత, కాలుష్య నియంత్రణ మండలి ఇఇ సరిత, డిఎంఅండ్‌హెచ్‌లో డాక్టర్ ఎస్.భాస్కరరావు, ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# 'ఆధ్యాత్మికత' యొక్క అంతిమ అర్థం .. సేవ చేయడమే

ఆత్మస్వరూపులం అయిన మనం అంతా కూడా కాలానికి అతీతంగా జీవిస్తున్న వాళ్ళం! ఆత్మకు కాలం, దూరం, వేగం, సన్నివేశం, సంఘటనలు, ప్రాంతాలు అన్న పరిమితులు ఉండవు. 'మమాత్మా సర్వభూతాత్మాం' అన్న వేదవాక్యాన్ని అనుసరించి సర్వశక్తివంతులమైన మనం ఆత్మస్వరూపుల్లా అంతటా, అన్ని చోట్లా, అన్ని దేశాల్లో వున్నాం!

ఇంతగొప్ప శక్తివంతులమైన మనం ఎప్పటికప్పుడు ధ్యానం, స్వాధ్యాయం, సజ్జన సాంగత్యాదుల ద్వారా స్వీయ ఆత్మస్థితి పట్ల ఎరుకను కలిగివుండాలి. ఇదంతా కూడా 'ఆధ్యాత్మికత' అనబడుతుంది .మరి ఆధ్యాత్మికత ద్వారా తన స్వస్థితిని తాను తెలుసుకున్నవారే సమాజంలో నిజమైన సేవ చేయగలుగుతారు.'సేవ చేయడం' అన్నది మామూలు



విషయం కాదు!! అసలు 'ఆధ్యాత్మికత యొక్క అంతిమ అర్థం .. సేవ చేయడమే! అంటే ప్రతిఫలాపేక్ష లేకుండా ఇతరులకు సహాయం చేయడమే! ఆత్మతత్త్వాన్ని అర్థం చేసుకోకుండా సమస్యల వలయంలో పడి కొట్టుమిట్టాడుతున్న వారికి ఆధ్యాత్మిక సేవ చేయడం .. ధ్యాన-జ్ఞానాదుల ద్వారా వారి ఆత్మ నిజస్థితిని వారికి తెలియజేయడం అన్నది సేవల్లోకెల్లా .. అత్యుత్తమమైన సేవ!

ప్రస్తుతం ఇక్కడ ఈ భూలోకంలో ఉంటూ మనం తెరముందు పాత్రలను అభినయిస్తున్నాము. తెరవెనుక ఇంకా భువర్లోకం, సువర్లోకం, తపోలోకం, సత్యలోకం, జనాలోకం మరి అనేకానేక ఇతర నక్షత్రలోకాలు ఎన్నెన్నో ఉన్నాయి. భూలోకంలో మన నాటకం పరిసమాప్తి అయ్యే వరకు మనకు తెరవెనుక లోకాలనుంచి మార్గదర్శకాలూ, సూచనలూ అందుతూనే వుంటాయి. వాటిని అందుకునే సత్తా మనలో వుంటే మన జీవితాలు ధన్యం అవుతాయి! అలా కొన్ని సార్లు మనం తెరముందు నాటకం వేస్తాం .. మరి కొన్ని సార్లు తెరవెనుక కూడా వుండి .. తెరముందు నాటకం వేసే వాళ్ళకు మార్గదర్శకాలూ సూచనలూ, ఇస్తూంటాం.

ఇలా తెరముందూ, తెరవెనుకా మనం ఇష్టం వచ్చినట్లు ఉండడం అన్నది అంతా కూడా మన బుద్ధివికాసాన్ని బట్టి జరుగుతూ వుంటుంది. ధ్యానం స్వాధ్యాయం, సజ్జన సాంగత్యాదుల ద్వారా బుద్ధిని ఎప్పుడూ పదునుగా ఉంచుకుంటూ వుండాలి. అతిగా మాట్లాడే అలవాటును మానుకోవాలి. అందుకు విశేషంగా 'మౌనాభ్యాసం' చేయాలి. పరిపక్వతతో మాటలను ఎంచుకుని మరీ మాట్లాడాలి. ప్రతిక్షణం జీవితాన్ని జీవించడం నేర్చుకోవాలి. 'మనం అంతా కూడా స్వీయ అంగీకారంతోనే ఈ భూమ్మీద దైవ ప్రణాళికను అమలు పరచడానికి వచ్చిన దేహధారులం' అన్న ఎరుకతో వుండాలి.అనేక జన్మలుగా మాంసాహారాదుల వంటి హింసాత్మక చర్యల వల్ల మలిన పరచబడి వున్న మన ప్రాణమయకోశాన్ని ధ్యానశక్తితో శుద్ధిపరచుకోవాలి. అప్పుడే మన 'దివ్యచక్షువు' ఉత్తేజితమై భూతలాన్ని దాటి భూత, భవిష్యత్ వర్తమానాలను చూసుకోగలిగే శక్తిని పొందగలుగుతుంది. దివ్యచక్షువు దర్శనాల ద్వారా ఎప్పుడయితే మనకు గతం సంపూర్ణంగా అవగతమై భవిష్యత్తుపట్ల చక్కటి అవగాహన వస్తుందో అప్పుడు మనకు వర్తమానం 'ఒక బహుమతి' గా మిగిలిపోతుంది.

ఇవన్నీ కూడా కేవలం ప్రాపంచిక జీవితంలో మునిగి ఉన్నంత కాలం మనకు అర్థం కావు. మూడు పూటలా తింటూ, ముప్పొద్దులా నిద్రపోతూ, పిల్లల్ని కనిపెంచడమే జీవిత పరమార్థం అనుకోవడం మూర?త్వం! అందుకోసమే కష్టపడి ఇంతదూరం రానవసరం లేదు! బుద్ధిజీవులమైన మనం ఇంతకంటే ఉన్నతంగా జీవించగలగాలి.

"అందుకే జీసస్ క్రైస్ట్ ..అన్నారు. అంటే" ఈ శరీరానికి కేవలం ముప్పొద్దులా తిండేకాదూ .. విశ్వశక్తి కూడా చాలా అవసరం" అని తేల్చి చెప్పారు. ధ్యానం ద్వారా శ్వాస మీద ధ్యాస వుంచి ఆ విశ్వశక్తిని గ్రహించినప్పుడే మన ఆత్మచైతన్యం మేల్కొంటుంది.మరి అప్పటినుంచే మనం జీవించడం మొదలవుతుంది. సకల చరాచర జగత్తులో మన మనుగడకు మూలం శ్వాస మాత్రమే కనుక .. శ్వాసను ఆధారం చేసుకునే మనం ఇక్కడి నుంచి అక్కడికి, అక్కడి నుంచి ఇక్కడికి రాకపోకలు సాగిస్తున్నాం.

"రాబోయే రోజుల్లో ప్రపంచంలో ఎక్కడ చూసినా ధ్యానమే వుంటుంది .. మరి అన్ని పరిష్కారాలకూ ధ్యానమే దారి చూపుతుంది. ఇరవై సంవత్సరాలుగా మనం చేస్తోన్న అకుంఠిత ధ్యానప్రచారం వల్ల ప్రపంచాన్ని ఆవరించుకుని వున్న అజ్ఞానం అనే మాయ చీకట్లు తొలిగిపోయి .. ఆత్మ సూర్య ప్రకాశం వెలుగులను విరజిమ్మబోతోంది! ఈ విజయ ప్రస్థానంలో ప్రతి ఒక్క పిరమిడ్ భాగస్వామ్యం ఎంతో అభినందించదగింది!"

## ధ్యానం వల్ల లాభాలు"

1. ధ్యాన సాధన ద్వారా శారీరక, మానసిక అనారోగ్యాలైన బి.పి, షుగరు, చర్మ వ్యాధులు, డిప్రెషన్, వెన్నునొప్పి, కాన్సరు, గుండెనొప్పి వంటి సమస్త వ్యాధులు తగ్గుతాయి మరియు దుర్గుణాలు, దురలవాట్లు కూడా పోగొట్టుకోవచ్చు.
2. మానసిక ఆందోళనలు, ఒత్తిడిని జయించి మానసిక ప్రశాంతతను పొందవచ్చు.
3. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, బుద్ధికుశలత మొదలైనవి పెరుగుతాయి.
4. ఆత్మవిశ్వాసం, ధైర్యం పెరిగి జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలను, లాభ నష్టాలను సమబుద్ధితో స్వీకరించగలరు.
5. మూఢ నమ్మకాలు, భయాలు పోయి చావు-పుట్టుకల జ్ఞానం ద్వారా మరణభయాన్ని కూడా జయించగలరు.
6. ధ్యానం మనిషిని ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి, హింస నుండి అహింస వైపు, అజ్ఞానం నుండి ఆత్మజ్ఞానం వైపు, మానవత్వం నుండి దైవత్వం వైపు నడిపిస్తుంది.

# తులసి ఆకులు చేస్తాయి మీ ఆరోగ్యంపై అద్భుతం

చాలామంది ఇళ్లల్లో తులసి మొక్క ఒక భాగంగా ఉంటుంది. తులసి మొక్కను హిందువులు చాలా పవిత్రమైనదిగా భావిస్తారు. తులసి మొక్క పవిత్రమైనది మాత్రమే కాదు ఔషధయుక్తమైనది కూడా.. తులసి



ఆకులను మనం ఎన్నో అనారోగ్య సమస్యలను తగ్గించడానికి ఉపయోగించవచ్చు. తులసి ఆకులను తింటే దగ్గు, జలుబు వంటివి తగ్గుతాయి. మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది.

**తులసి ఆకులలో ఫుల్ పోషకాలు**

తులసి ఆకులలో విటమిన్ ఏ, విటమిన్ సి, విటమిన్ కె, క్యాల్షియం, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం , ఫాస్పరస్, జింక్, మాంగనీస్ ఉంటాయి. అనేక ఖనిజాల అద్భుతమైన మూలకంగా తులసి ఉంటుంది. తులసిలో ఉర్సోలిక్ యాసిడ్, లినాలూల్, కార్వాక్రోల్ , రోస్మరినిక్ ఆసిడ్, లుటీన్, ఎస్ట్రా గోల్ వంటి మన శరీరానికి ఉపయోగపడే ఎన్నో క్రియాశీలక పదార్థాలు ఉంటాయి.

**తులసితో ఒత్తిడి మాయం**

తులసిలో ఉండే అనేక పోషకాలు మన శరీరానికి ఆరోగ్యాన్ని ఇస్తాయి. ప్రతిరోజు తులసి ఆకులను తినడం వల్ల మనం ఒత్తిడి నుండి బయటపడవచ్చు. స్ట్రెస్ ను తగ్గించడానికి తులసి ఒక సహజసిద్ధమైన ప్రకృతి వర ప్రసాదిని. ఒక కప్పు తులసి టీ ని తాగితే కూడా ఒత్తిడి పరారవుతుంది.

**తులసితో బరువుకు చెక్**

తులసి ఆకులను తినడం వల్ల మన శరీరం పైన ఉన్న గాయాలు త్వరగా తగ్గిపోతాయి. తులసి ఆకులు నొప్పి నివారిణిగా ఉపయోగపడతాయి. తులసి ఆకులు మన జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తాయి. ప్రతిరోజు తులసి ఆకులను తింటే బరువు తగ్గుతుంది. మన శరీరంలో టాక్సిన్స్ ను బయటకు పంపించి బరువు తగ్గించడానికి తులసి దోహదం చేస్తుంది.

**తులసితో కిడ్నీ ఆరోగ్యం, డయాబెటిస్ కంట్రోల్**

తులసి ఆకులు తినడం వల్ల కిడ్నీలో రాళ్లు కరుగుతాయి. శరీరంలోని యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో తులసి ఉపయోగపడుతుంది. టైప్ టు డయాబెటిస్ తో బాధపడేవారు ప్రతిరోజు తులసిటీని తాగడం వల్ల డయాబెటిస్ కంట్రోల్ లో ఉంటుంది. ప్రతిరోజు తులసి ఆకులను తినడం వల్ల దంతాలు మరియు నోటి ఆరోగ్యం బాగుపడుతుంది. తులసిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మరియు మినరల్స్, విటమిన్స్ చర్మానికి ఎంతో మేలు చేస్తాయి.

**తులసితో ఇమ్యూనిటీ**

తులసి ఆకులు మన జుట్టు రాలడాన్ని నివారిస్తాయి. దురదలను తగ్గిస్తాయి. తులసిలో ఉండే జింక్, విటమిన్ సి, మన శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచి ఇన్ఫెక్షన్లతో పోరాడడానికి కావలసిన శక్తిని ఇస్తుంది. కాబట్టి తులసి ఆకులను క్రమం తప్పకుండా మనం టీ రూపంలో గానీ, పచ్చి ఆకులను తినడం ద్వారా కానీ, తీసుకుంటే ఆరోగ్యంలో అద్భుతాలు జరుగుతాయి.

# అమ్మాయిలూ జాగ్రత్త

**అమ్మాయిలు ఫిట్‌గా ఉండాలని అతిగా కసరత్తులు చేయడం వల్ల వచ్చే నష్టాలు**

ఫిట్‌గా ఉండటం అందరికీ మంచిదే. కానీ, అతిగా కసరత్తు చేయడం వల్ల శరీరానికి ఎన్నో రకాల నష్టాలు కలుగుతాయి. ఇది ఎంత మంచి లక్ష్యం అయినా, అతి చేయడం వల్ల మన ఆరోగ్యం దెబ్బతింటుంది. అతిగా కసరత్తు చేయడం వల్ల కండరాలు దెబ్బతింటాయి, ఫలితంగా తీవ్రమైన నొప్పులు వస్తాయి.జాయింట్స్‌పై అధిక ఒత్తిడి పడడం వల్ల వాపు, నొప్పి వంటి సమస్యలు తలెత్తుతాయి. అతిగా కసరత్తు చేయడం వల్ల శరీరం అలసిపోతుంది, ఎల్లప్పుడూ నీరసంగా ఉండే అనుభూతి కలుగుతుంది. శరీరం అతిగా కసరత్తు చేయడం వల్ల రోగ నిరోధక శక్తి తగ్గుతుంది, ఫలితంగా ఇన్ఫెక్షన్లకు గురయ్యే ప్రమాదం పెరుగుతుంది.అతిగా కసరత్తు చేయడం వల్ల మానసిక ఒత్తిడి, ఆందోళన, నిద్రలేమి వంటి సమస్యలు తలెత్తుతాయి.అతిగా కసరత్తు చేయడం వల్ల గుండెపై భారం పెరిగి, హార్ట్ ఎటాక్ వచ్చే ప్రమాదం ఉంది.అతిగా కసరత్తు చేయడం వల్ల మహిళల్లో అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఉదాహరణకు, అతిగా కసరత్తు చేయడం వల్ల మహిళల్లో అతిసారం, మూత్రపిండాల



సమస్యలు, ఎముకలు బలహీనపడటం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

అతిగా కసరత్తు చేయడం నివారించడానికి చిట్కాలు:

వార్మప్ చేయడం వల్ల కండరాలు వేడెక్కి, గాయాలు నివారించవచ్చు. వ్యాయామం చేయడానికి ముందు మరియు తరువాత నీరు పుష్కలంగా తాగండి. శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచడం చాలా ముఖ్యం.మీ శరీరం మీకు ఏమి చెబుతుందో జాగ్రత్తగా గమనించండి. నొప్పి వచ్చినప్పుడు వెంటనే ఆగిపొండి. వారానికి కనీసం ఒక రోజు విశ్రాంతి తీసుకోండి.వ్యాయామం చేయడానికి ముందు ఒక ఫిట్‌నెస్ నిపుణుడి సలహా తీసుకోవడం మంచిది.

### వినాయకుడిని చూసి నేర్చుకోవాల్సిన విషయాలు

**తొండం**వినాయకుడి తొండం ఎటంటే అటు వంగుతుంది. అంటే పరిస్థితులకు తగ్గట్టుగా అడ్జస్ట్ కావాలని ఇది మనకు నేర్పిస్తుంది. పరిస్థితులకు తగ్గట్టుగా మారిన వాళ్లనే విజయం వరిస్తుం

**చిన్న కళ్ళు**.చేస్తున్న పనిపైనే ఫోకస్ పెట్టాలి. అవసరం లేని సూచిస్తుంది.విషయాల గురించి బాధపడకూడదు.

ఈనాయకుడు విషయాన్ని చిన్నగా ఉండే వినయాకుడి కళ్లు దేవుళ్లందరిలో... వినాయకుడి కళ్లు కాన్సన్ట్రేషన్ కు సింబల్

# డయాబెటిస్ ఉన్నవారు చక్కెర, బెల్లంలలో ఏది తినటం మంచిది?

ప్రస్తుతం చాలామందికి ఆరోగ్యంపైన విపరీతమైన కాన్షియస్ పెరుగుతుంది. ఈ క్రమంలో చాలామంది తినకూడని పదార్థాలను దూరం పెడుతున్నారు. ముఖ్యంగా డయాబెటిస్ బాధితులు ఆహారపు అలవాట్లను మార్చుకునే క్రమంలో కొన్ని పదార్థాలకు దూరంగా ఉండాలని వైద్యులు సైతం చెప్తున్నారు. ముఖ్యంగా చక్కెరకు డయాబెటిస్ బాధితులు దూరంగా ఉంటున్న వేళ చక్కెరకు ప్రత్యామ్నాయంగా బెల్లం వాడవచ్చా.. చక్కెర బెల్లం లలో ఏది మంచిది అనే అంశాలను ప్రస్తుతం మనం తెలుసుకుందాం.



**చక్కెరకు ప్రత్యామ్నాయంగా బెల్లాన్ని ఎందుకు వాడుతున్నాము?**

చక్కెర ప్రాసెస్ చేయబడిన స్వీటెనర్.. బెల్లం సహజ సిద్ధమైన స్వీటెనర్.. అయితే చక్కెర, బెల్లం రెండు చెరుకునుండే తయారు చేస్తారు ఇవి రెండూ ఒకే రకమైన క్యాలరీలను కలిగి ఉంటాయి. అంతేకాదు ఇవి రెండూ ఒకే విధమైన ప్రభావాలను కూడా కలిగి ఉంటాయని వైద్యులు చెబుతారు. అలాంటప్పుడు చక్కెరకు ప్రత్యామ్నాయంగా బెల్లాన్ని ఎందుకు వాడుతున్నాము దానికి గల కారణం ఏమిటి అంటే

**చక్కెర, బెల్లం తయారీ ఇలా.. పోషకాలు అందులోనే ఎక్కువ**

చక్కెరను బెల్లాన్ని తయారు చేసే విధానంలో చాలా తేడా ఉంటుంది. చక్కెరను చిన్న చిన్న స్ఫటికాలుగా తయారు చేస్తారు అయితే బెల్లాన్ని మాత్రం పెద్ద ముక్కలుగా తయారు చేస్తారు. చక్కెర తయారీలో కొన్ని రకాల కెమికల్స్ ను వాడుతారు. దీనివల్ల అందులో ఉండే ప్రొటీన్లు, మినరల్స్ నశించిపోతాయి కానీ బెల్లాన్ని చెరుకు రసాన్ని మరిగించి తయారు చేస్తారు. దీనిని రిఫైన్ చేయరు కాబట్టి బెల్లంలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. చక్కెర బెల్లం ఏదైనా ఒకటేనా

అందుకే ఇటీవల కాలంలో చాలామంది షుగర్ పేషెంట్లు చక్కెరకు బదులుగా బెల్లాన్ని తింటున్నారు. అయితే చక్కెర బెల్లం ఏదైనా సరే తిన్న వెంటనే శరీరంలోకి వెళ్లి గ్లూకోజ్ గా మారుతాయి. షుగర్ బాధితులు చక్కెర బదులు బెల్లాన్ని తినొచ్చని భావించి బెల్లాన్ని ఎక్కువగా తీసుకుంటే అది కూడా రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలను పెంచుతుందని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**బెల్లంతో కాస్త తక్కువ ముప్పు**

అయితే చక్కెరతో పోల్చి చూసినట్లయితే బెల్లం కాస్త నిదానంగా జీర్ణం అవుతుందని, రక్తంలోని షుగర్ స్థాయి కాస్త నిదానంగా పెరుగుతుందని చెబుతున్నారు. ఒకవేళ ఎవరైనా చక్కెర, బెల్లం రెండింటిలో ఏదైనా ఒకదాన్నే తీసుకోవాలి అనుకుంటే బెల్లాన్ని తీసుకోవడం మంచిదని సలహా ఇస్తున్నారు.

డయాబెటిస్ బాధితులు ఇది మానెయ్యండి

డయాబెటిస్ తో బాధపడుతున్న వారు ఈ రెండింటిని తినకుండా ఉంటే మంచిదని చెబుతున్నారు. జీవితంలో హెల్తీ డైట్ ను పాటించాలి అనుకునేవారు చక్కెరను మానేస్తే మంచిదని సూచిస్తున్నారు. తినే ఆహారంలో చక్కెరను తగ్గించుకోవడంతో పాటుగా చక్కెరతో తయారు చేసిన పదార్థాలు స్వీట్లు, చాక్లెట్లు, కూల్డ్రింక్స్ వంటి షుగర్ కంటెంట్ ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను కూడా దూరం పెట్టాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు.

# తగ్గుతున్న మగ సంతతి.. పురుషులలో కనుమరుగవుతున్న ఎ క్రోమోజోమ్!



క్రోమాజోము కనుమరుగ్గత ముత్తం

ప్రస్తుతం భూమి మీద మగ పిల్లల సంఖ్య తగ్గిపోతుంది. ఇక భవిష్యత్ లో మగపిల్లలే పుట్టరు అనేంత ప్రమాదం పొంచి ఉంది. తాజాగా మగవారిలో కనిపించే వైక్రోమోజోమ్ కనుమరుగవుతుంది అన్న ఒక అధ్యయనం అందరినీ షాక్ కి గురిచేస్తుంది.మగజాతి పుట్టుకకు మూలం వై క్రోమోజోమ్. అది తగ్గిపోవటం నిజంగా ఆందోళనకరం.

**ఆడ, మగ పుట్టుకకు క్రోమోజోములే మూలం**

ఆడవాళ్ళ కడుపులో పెరుగుతున్న పిండం మగదా, ఆడదా అన్నది తల్లిదండ్రుల క్రోమోజోముల ద్వారానే నిర్ణయించబడుతుంది. ఆడవారిలో రెండు ఎక్స్ క్రోమోజోములు, మగవారిలో ఎక్స్ వై క్రోమోజోములు ఉంటాయి. ఆడ మరియు మగ పిల్లల పుట్టుకకు ఈ క్రోమోజోముల కలయికే మూలం, ఎక్స్ ఎక్స్ క్రోమోజోములు కలిసినప్పుడు ఆడపిల్లలు. ఎక్స్ వై క్రోమోజోములు కలిసినప్పుడు మగ పిల్లలు పుడతారు.

**వై క్రోమోజోమ్ కనుమరుగైతే మానవజాతి ప్రమాదంలో**

అంటే అబ్బాయి పుట్టాలంటే కచ్చితంగా వై క్రోమోజోములు ఉండాల్సిందే.. మగవారిలో వై క్రోమోజోములు పూర్తిగా నశించిపోతే మగ పిల్లలు పుట్టరు. కాబట్టి ఆడపిల్లలే పుడతారు. మగపిల్లలు లేకపోతే సృష్టి ఆగిపోతుంది. ఆడవారు పిల్లల్ని కనాలన్నా మగజాతి ఉండాల్సిందే. మగపిల్లల పుట్టుకకు మూలమైన వై మానవజాతి నాశనమైపోతుంది ఇక ఈ విషయాన్ని ఇటీవల ఒక అధ్యయనం తేల్చి చెప్పింది.

**వై క్రోమోజోము కు ప్రత్యామ్నాయాన్ని కనిపెట్టాలన్న అధ్యయనం**

మానవులలో వైక్రోమోజోమ్ తగ్గుతుందని భవిష్యత్తులో పూర్తిగా అదృశ్యం కూడా కావచ్చని సైన్స్ అలర్ట్ లోని ఒక నివేదిక వెల్లడించింది. ఈ ప్రక్రియ పూర్తి కావడానికి కొన్ని సంవత్సరాలు పట్టవచ్చని వై క్రోమోజోము కు ప్రత్యామ్నాయాన్ని కనుగొన లేకపోతే మానవజాతి భూమిమీద అదృశ్యమయ్యే అవకాశం ఉందని పేర్కొంది.

**వై క్రోమోజోమ్ తగ్గడంపై ప్రస్తుతం శాస్త్రవేత్తల ఆందోళన**

ప్రొసీడింగ్స్ అఫ్ ది నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ లో ప్రచురించబడిన పరిశోధనా పత్రంలో కొత్త జన్యువులను అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని పేర్కొంది. మనం కొత్త క్రోమోజోమ్ లను అభివృద్ధి చేయవచ్చని చెబుతూనే అందులో ఉండే ఇబ్బందులను, ప్రమాదాలను కూడా వెల్లడించింది.

ఏది ఏమైనా మగవారిలో వై క్రోమోజోమ్ తగ్గడం ప్రస్తుతం ఆందోళన కలిగిస్తుంది. వై క్రోమోజోమ్ పూర్తిగా కనుమరుగైతే అది కచ్చితంగా ప్రమాదమేనని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

# దక్షిణావర్త శంఖం

సముద్రంలో లభించే శంఖాల్లో 'దక్షిణావర్త శంఖం' ఎంతో విశిష్టమైనదిగా చెప్పబడుతోంది. సాధారణంగా శంఖాలు ఎడమవైపున



(అపసవ్యంగా) తెరుచుకుని వుంటాయి. కొన్ని మాత్రమే కుడివైపున (సవ్యంగా) తెరుచుకుని వుంటాయి. అరుదుగా లభించే ఈ శంఖాలనే దక్షిణావర్త శంఖాలని అంటూ వుంటారు. శ్రీ కృష్ణుడు ... అర్జునుడు .... భీముడు ... దుర్యోధనుడు మొదలైనవారు ఈ శంఖాలనే ఉపయోగించేవారట. లక్ష్మీదేవితో పాటు సముద్రంలో పుట్టిన కారణంగా దక్షిణావర్త శంఖాన్ని ఆమెకి తమ్ముడిగా చెబుతుంటారు.

దక్షిణావర్త శంఖం పూజగదిలో వుండటం ఎంతో మంచిదనీ, సమస్త సంపదలను అందించే శక్తి ఈ శంఖానికి వుందని శాస్త్రాలు చెబుతున్నాయి. సూర్య చంద్రుల వంటి దివ్యత్వాన్ని కలిగిన ఈ శంఖం పైభాగంలో గంగాదేవి ... మధ్యలో వరుణదేవుడు .... చివరి భాగంలో బ్రహ్మ నివసిస్తూ ఉంటారని అంటారు. సమస్త తీర్థాలు ఈ శంఖంలో ఉంటాయనీ ... సమస్త దోషాలు దీనిని పూజించినంతనే తొలగిపోతాయని చెబుతుంటారు. అరుదుగా దొరికే ఈ శంఖం అత్యంత ఖరీదు ఉన్నప్పటికీ, దాని ప్రభావం అపారమైనదని చెప్పక తప్పదు.

# అత్యవసర సమయంలో మనల్ని కాపాడే మందులు

అత్యవసర సమయంలో మన దగ్గర ఉంచుకోవాల్సిన మందులు అనేది ప్రతి ఇంటిలో ఉండాల్సిన ముఖ్యమైన విషయం. ఇవి ఎలాంటి అనారోగ్య సమస్యలు వచ్చినా తక్షణ చికిత్స చేయడానికి ఉపయోగపడతాయి. అయితే, ప్రతి వ్యక్తికి వేర్వేరు ఆరోగ్య సమస్యలు ఉంటాయి కాబట్టి, ఏ మందులు ఉంచుకోవాలో నిర్ణయించడానికి ముందు మీ కుటుంబ వైద్యుని సలహా తీసుకోవడం మంచిది.

**సాధారణంగా తప్పని సరిగా ఉంచుకోవల్సిన మందులు:**

**జ్వరం, నొప్పులు**: పారాసెటమాల్ లేదా ఇబుప్రోఫెన్ వంటి మందులు.

**అలర్జీలు:** యాంటీహిస్టామైన్ మాత్రలు లేదా క్రీములు.

**అజీర్తి:** యాంటాసిడ్ మాత్రలు.

**మలబద్ధకం**: ల్యాక్సటివ్ ).

**బ్యాండ్-ఎయిడ్స్:** చిన్న గాయాలకు.

**యాంటీసెప్టిక్:** గాయాలను శుభ్రపరచడానికి.



అదనంగా, క్రింది పరిస్థితులు ఉన్నవారు ఈ మందులను కూడా ఉంచుకోవచ్చు:

**షుగర్:** ఇన్సులిన్ లేదా ఇతర షుగర్ మందులు.

అధిక రక్తపోటు: రక్తపోటు మందులు.

**ఆస్తమా:** ఇన్హేలర్.

**హృదయ సమస్యలు**: నైట్రోగ్లిసరిన్.

ముఖ్యమైన విషయాలు:

మందుల గడువు తేదీని పరిశీలించండి. గడువు తీరిన మందులు వాడకూడదు.పిల్లలు అనుకోకుండా మందులు తాగకుండా జాగ్రత్త వహించండి. ప్రతి మందును వాడే ముందు లేబుల్‌ను జాగ్రత్తగా చదవండి.ఏదైనా అనుమానం ఉంటే వైద్యునిని సంప్రదించండి.

## వినాయకుడిని చూసి నేర్చుకోవాల్సిన విషయాలు

**పెద్ద చెవులు**ఎప్పటికైనా మంచి శ్రోతే... గొప్ప జ్ఞాన సంపన్నుడు కాగలడు. ఏదైనా ఒక విషయాన్ని ఎదుటివాళ్లకు అర్థమయ్యే విధంగా చెప్పాలన్నా.... ఒక విషయాన్ని సంపూర్ణంగా నేర్చుకోవాలన్నా.. ముందు మంచి శ్రోతగా మారాలి. వినాయకుడి పెద్ద చెవులు అదే చెప్తున్నాయి. ఎవరు ఏం చెప్పినా ముందు వినాలి. అది మన దగ్గరున్న సమాచారాన్ని విశ్లేషించుకోవడానికి.. మెరుగైన నిర్ణయాలు తీసుకోవడానికి ఉపయోగపడుతుంది.

## నగర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగర ప్రజలకు మేయర్ గొలగాని హరి వెంకట కుమారి వినాయక చవితి శుభాకాంక్షలు శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు..

ఈ సందర్భంగా ఆమె విశాఖ నగరంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించ కుండా ,నగరం సస్యశ్యామలంగా, విశాఖ నగర ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లి ఆనందంగా జీవించాలని ఘనములకు అధిపతి అయిన ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరికీ కలగాలని ఆమె వేడుకుంటున్నాని అన్నారు.

అలాగే ప్రజలు విశాఖ నగరాన్ని కలుషిత పరచకుండా పర్యావరణహితమైన మట్టి గణపతి ప్రతిమలతో వినాయక చవితిని జరుపుకోవాలని నగర ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు.

## వినాయక చవితి సందర్భంగా జనంతో సందడిగా మారిన మెయిన్ రోడ్డు





అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వినాయక చవితి మహోత్సవం శనివారం జరగనున్న సందర్భంగా శుక్రవారం అనకాపల్లి మెయిన్ రోడ్డు చింతా వారి వీధి లలో వివిధ ఆకృతులలో వినాయక ప్రతిమలు కొలువు దీరాయి. ప్లాస్టో ప్యారిస్ వద్దు, మట్టి వినాయకులనే పూజించి పర్యావరణ పరిరక్షణకు ప్రజలు సహకరించాలని పలు స్వచ్ఛంద సంస్థలు పిలుపునివ్వడంతో వినాయక విగ్రహాలు తయారీదారులు కూడా మార్కెట్లో మట్టి విగ్రహాలను అమ్మకాలకు సిద్ధం చేశారు. చవితి మహోత్సవం సందర్భంగా వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక వ్రత కల్పంకు అవసరమయ్యే యాపిల్ దానిమ్మ వంటి పళ్ళుతో పాటు వినాయకుడికి ప్రీతిపాత్రమైన మారేడు, వెలగ పండ్లు మార్కెట్లో అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. మెయిన్ రోడ్డు బండి గాడి వీధిలలో చవితి ఉత్సవ సామాన్లు పళ్ళు పువ్వులు వంటి దుకాణాలు చోటు చేసుకోవడంతో ఈ ప్రాంతాలు జనంతో సందడిగా మారింది. యువజనులు ఇప్పటికే పట్టణంలోని పలు కూడలి ప్రాంతాలలో వినాయక పెండాలను ఏర్పాటు చేశారు. ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్లో యువకులు 30 అడుగుల వినాయకుని వెంకటేశ్వర స్వామి అలంకరణలో ఏర్పాటు చేస్తున్నారు. వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే చలువ పందిర్లు, షామియాను ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు అనుమతి పొందాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. వినాయక చవితి సందర్భంగా ఎటువంటి అవాంఛనీయాలు సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ ముందస్తు చర్యలు చేపట్టింది. వినాయక చవితి సందర్భంగా పలు స్వచ్ఛంద సంస్థలు ఇప్పటికే వేల సంఖ్యలో మట్టి వినాయక ప్రతిమలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. విగ్రహాలతో పాటు వినాయక వ్రతకల్పం పుస్తకాలు పసుపు కుంకుమ కూడా పంపిణీ చేశారు.

## మట్టి గణపతులను పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే పీలా



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద పి వి కె డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్య నారాయణ పాల్గొని మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు..అందకు ముందు నూతనంగా ఏర్పాటు చేసిన పీవీకే డెంటల్ హాస్పిటల్ ను అయన సందర్శించారు.ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఆసుపత్రి యాజమాన్యాన్ని అభినందించారు.

## మ్యాన్ కైండ్ ఫార్మా కంపెనీ వితరణ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయం లో ఫర్నీచర్ సమకూర్చే దానిలో భాగంగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక పరవాడ లో ఉన్న మ్యాన్ కైండ్ ఫార్మా కంపెనీ కి ఆఫీస్ ఫర్నిచర్ కొరకు లెటర్ పెట్టగా కంపెనీ ప్రతినిధులు తక్షణమే స్పందించి కంపెనీ సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా జిల్లా పోలీస్ కార్యాలయానికి అవసరమైన విజిటర్స్ చైర్స్, ఎగ్జిక్యూటివ్ చైర్స్, ఏసీలు మరియు ప్రాజెక్టర్ ను జిల్లా ఎస్పీ దీపిక, కంపెనీ ప్రతినిధులైన డిప్యూటీ మేనేజర్ కార్పొరేట్ అఫైర్స్ గౌరవ్, జనరల్ మేనేజర్ కార్పొరేట్ అఫైర్స్ హనీ రిజ్వాన్, డీజీఎం సురేష్ మరియు హెచ్.ఆర్ శ్రీ నరసింహులు ఆఫీస్ ఫర్నిచర్ ను గురువారం జిల్లా పోలీస్ కార్యాలయం కు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ దీపిక మాట్లాడుతూ అవసరమైన ఫర్నిచర్ ను మ్యాన్ కైండ్ ఫార్మా కంపెనీ ప్రతినిధులు అందజేసినందుకుకృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బాల సూర్యరావు, వినోద్ బాబు మరియు ఎస్సై రఘువర్మ పాల్గొన్నారు.

## తుఫాన్ బాధితులకు నిత్యవసర సరుకులు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విజయవాడ తుఫాన్ బాధితుల సహాయార్థకం పలువురు దాతల సహాయ సహకారాలతో ఐదు లక్షల విలువ గల ఆర్డీవో చిన్నికృష్ణ, ఇన్చార్జి తహసిల్దార్ శ్రీరామ్ మూర్తి ఇతర రెవిన్యూ సిబ్బంది రెండు ఐచర్ వెహికల్స్ లో పాల ప్యాకెట్లు, బిస్కెట్ ప్యాకెట్లు, వాటర్ బాటిళ్ల తదితర నిత్యవసర సరుకులను వరద బాధితులకు పంపిణీకి పంపించారు. కార్యక్రమంలో ఆర్ఐ రమేష్ ఇతర విఆర్వోల సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుకోవడం సామాజిక బాధ్యత



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): పర్యావరణాన్ని కాపాడుకోవడం పౌరులందరి సామాజిక బాధ్యతని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. మధురవాడ మిథిలాపురి లేఅవుట్ లో ఉత్తరాంధ్ర ఎలక్ట్రానిక్ మీడియా, పీఎం పాలెంలో కెవీఆర్ కేటరర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం మట్టి గణపతి ప్రతిమల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రకృతిని కాపాడుకుంటే విజయవాడ వరదల వంటి ఉపద్రవాలు ఎదురుకావన్నారు. కూటమి ఘనవిజయం తర్వాత వచ్చిన మొదటి పండుగను ప్రజలు ఆనందోత్సాహాల మధ్య చేసుకుంటున్నారని చెప్పారు. కార్యక్రమంలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, టిడిపి నాయకులు మొల్లి లక్ష్మణరావు, పిల్లా వెంకటరావు, నొడగల అప్పారావు, ఎన్.స్వామి, సాంబాబు, గొరే గుర్నాథ్, పోతిన శివ, బి.రమణ, ఉత్తరాంధ్ర ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఈశ్వర్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

**స్వతంత్ర్య నగర్ పార్క్ సందర్శించిన ఎమ్మెల్యే**

జీవీఎంసీ 7వ వార్డు స్వతంత్ర నగర్ పార్కును భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శుక్రవారం సందర్శించారు. పార్కులో కొట్టేసిన చెట్లను తొలగించక పోవడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. పిల్లలు ఆడుకునే ఆట వస్తువులను పరిశీలించారు. టాయ్ లెట్ ల తాళాలు వేసి ఉంటే ఎలా అని ప్రశ్నించారు. పార్కు ఎక్కువమందికి ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆక్రమణకు గురైన పార్కు స్థలాన్ని కూడా పరిశీలించారు.

## మట్టి విగ్రహాలను పూజించండి... పర్యావరణాన్ని కాపాడండి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. పాత బస్టాండ్ లో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి విగ్రహాల వల్ల పర్యావరణాన్ని పరిరక్షించ వచ్చని అన్నారు. పర్యావరణాన్ని నాశనం చేసే కెమికల్స్ తో కూడిన విగ్రహాలు వల్ల పర్యావరణం, వాతావరణం పూర్తిగా కలుషితమవుతుందని అన్నారు. దీన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. ఉత్సవాలు నిర్వహించే యువత ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. పోలీస్ శాఖ వారు ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్వతీపురం మన్యం జిల్లా లీగల్ అడ్వైజర్ మజ్జి వెంకటేష్, జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు వలిరెడ్డి జగదీష్, జిల్లా ఉపాధ్యక్షులు గేదెల సర్వేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వావిలపల్లి సూర్యనారాయణ, నియోజకవర్గ ఇన్చార్జి బోటు రామకృష్ణ, టిడిపి నాయకులు డాక్టర్ గరిమెళ్ళ భాను ప్రసాద్, రౌతు వేణుగోపాల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## డైట్ కళాశాలలో ఇంజనీర్స్ డే పోస్టర్ ఆవిష్కరణ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డైట్) అటానమస్ కళాశాల నందు కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ ఇంజనీర్స్ డే పోస్టర్ ను ఆవిష్కరించారు. సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జ్ఞాపకార్థం భారత దేశంలో ఇంజనీర్స్ డే జరుపుకుంటారని అందుకోసం తమ కళాశాలలో ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా "టెక్నోవా 2%ఖ%24" నేషనల్ లెవెల్ టెక్నికల్ కాంపిటీషన్ నిర్వహిస్తున్నామని ప్రకటించారు . ప్రిన్సిపల్ డాక్టర్ వైకుంఠ రావు మాట్లాడుతూ ఈ ఇంజనీర్స్ డే కాంపిటీషన్ లోని విజేతలకు ఆపిల్ ఐపాడ్, సామ్ సంగ్ టాబ్ వంటి ఆధునిక పరికరాలు అందజేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ కృష్ణ నాగ్, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి భార్గవి, డైట్ ఐఈ స్టూడెంట్ చాప్టర్ కన్వీనర్ హేమంత్ కుమార్ మరియు వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

## ఏపీ ట్రాన్స్కో, నిర్లక్ష్య వైఖరి కారణంగా ఉపాధి హామీ కార్మికుడికి గాయాలు



పరవాడ, (విశాఖ సమాచారమ్): పరవాడ మండలం తానం గ్రామంలో ఉపాధి పనులు నిర్వహిస్తుండగా విద్యుత్ ఘాతానికి గురైన ఉపాధి కూలీ తీవ్ర గాయాలయ్యాయి. ఉపాధి కార్మికుడు కి పూర్తిస్థాయి లోవైద్య సేవలు ప్రభుత్వమే అందించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు.

మొక్కలకి కంచె వేస్తుండగా 220 కేవి విద్యుత్ తీగలు కిందకి వాలి ఉండడంతో ప్రమాదంజరిగింది.

80% కాలిపోయిన శరీరం తో కార్మికుడు కొట్టిమిట్టాడుతున్నాడని గని శెట్టి ఆవేదన వ్యక్తం చేశారు .

ఏపీ ట్రాన్స్కో సిబ్బంది నిర్లక్ష్య వైఖరి కారణంగా ఉపాధి కూలీ విద్యుత్ ఘాతానికి గురై శరీరం మొత్తం కాలిపోయి మృత్యువుతో పోరాడుతున్న ఘటన జరిగిందని గని శెట్టి మండిపడ్డారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలిగా పనిచేస్తున్న చీపురుపల్లి అప్పారావు క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్రాలో భాగంగా కంసాలి చెరువులో కొబ్బరి మొక్కలకు కంచె కడుతుండగా శుక్రవారం విద్యుత్ ఖాతానికి గురయ్యాడు.అప్పర్ సీలేరు నుండి పెందుర్తి వెళ్లే ఏపీ ట్రాన్స్ కో తీగలు ఉపాధి కూలీ పని చేస్తున్న చెరువులో బాగా కిందకి వాలు ఉన్నాయి. భూమికి కేవలం పది అడుగులు ఎత్తులో ఉండడంతో అక్కడే పనిచేస్తున్న అప్పారావును ఆకర్షించడంతో విద్యుత్ ఘాతానికి గురయ్యాడు. సుమారు 80 శాతం శరీర మొత్తం కాలిపోయింది. హుటాహుటిన స్థానికులు క్షత గాత్రుడుని విశాఖపట్నంలో ఒక ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు . అప్పారావు పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్య వర్గాలు వెల్లడించారు. గతంలోనే ఏపీ ట్రాన్స్ కో కి చెందిన విద్యుత్తు తీగలు చాలా కిందకి వాలు ఉన్నాయని సంబంధిత అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోకపోవడంతో ఈ దుర్ఘటన జరిగిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు అని గని శెట్టి తెలియజేశారు ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ జరపాలని గనిశెట్టి డిమాండ్ చేశారు ప్రభుత్వం బాధితుడి కి మెరుగైన వైద్య సేవలు అందించాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధిత కుటుంబాన్ని ఆదుకోవడానికి చర్యలు చేపట్టాలని గని శెట్టి డిమాండ్ చేస్తారు.

## మట్టి గణపతిలే ముద్దు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకుని ప్రతిమలను పూజించాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర పిలుపునిచ్చారు. సీతానగరం మండలంలో యల్. వి. ఆర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం ఆయన ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ భక్తి ప్రవర్తలతో వినాయక పూజ చేయాలని కోరారు ప్రధానంగా యువత భక్తితో కార్యక్రమాలు నిర్వహించాలి తప్ప మద్యం వంటి వాటి జోలికి వెళ్లకుండా పూజకు అపవిత్రత అంటించకూడదని సూచించారు యువత ఆదర్శంగా ఉండాలి తప్ప తప్పుడు మార్గంలో వెళ్లరాదని అప్పుడే భగవంతునికి ప్రీతికరమని ఎమ్మెల్యే వివరించారు ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సినర్జీన్ ప్రమాదంలో నాలుగుకు చేరిన మృతుల సంఖ్య

పరవాడ, (విశాఖ సమాచారమ్): జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీలోని సినర్జిన్ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో మృతుల సంఖ్య నాలుగుకు చేరుకుంది. తాజాగా జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన ఓయాబన్ కొరాహ్(24) కూడా ఇండస్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారు జామున మృతి చెందాడు. ఆగష్టు 22వ తేదీ అర్ధరాత్రి సినర్జిన్ ఫార్మా పరిశ్రమలో ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో నలుగురు తీవ్రంగా గాయపడగా ఆ నలుగురు మృతి చెందారు. వీరిలో జార్కండ్ రాష్ట్రానికి చెందిన రోయన్ అంగీరియా (22) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గత నెల 24వ తేదీ తెల్లవారు జామున మృతి చెందగా, అదే రాష్ట్రానికి చెందిన మరో కార్మికుడు లాల్సింగ్ పుర్తి (21) చికిత్స పొందుతూ 25వ తేదీ రాత్రి మృతి చెందాడు. అలాగే విజయనగరంకు చెందిన కెమిస్ట్ కె.సూర్యనారాయణ(35) గత నెల 26న మృతి చెందాడు. ప్రస్తుతం కోరాహ్ మృతితో సినర్జిన్లో గాయపడిన నలుగురుకి నలుగురు మృతి చెందారు.

## విజయవాడలో వరద బాధిత కుటుంబాలకు 43 లక్షల 25 వేలుసహాయం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఇటీవల విజయవాడలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నష్టపోయిన బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు జిల్లా కలెక్టర్ పిలుపు మేరకు జిల్లాలో ఉన్న పరిశ్రమల యాజమాన్యాలు తమ వంతు సహాయంగా43,25,000 రూపా యలను అందజేసినట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు.

ఎసెన్షియ అడ్వాన్స్డ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ 5 లక్షలు, రాంకీ ఫార్మసిటీ ఇండియా లిమిటెడ్ 10 లక్షలు,ఆశు ర్జన్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ ఒక లక్ష, నోవోపార్ అడ్వాన్స్డ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ - 75 వేలు, డెల్టా మెరైన్ ఇంజనీర్స్ 20వేలు, సాగర్ సిమెంట్స్ లిమిటెడ్ ఒక లక్ష, దక్కన్ ఫైన్ కెమికల్స్ ఇండియా లిమిటెడ్10 లక్షలు, హెటిరో ఫౌండేషన్ 10 లక్షలు, డల్వకాట్ బయో ఫ్యూయల్ ప్రైవేట్ 20 వేలు, అచ్చుతా లేబరోటరీ ప్రైవేట్ లిమిటెడ్ -10 వేలు, విజయశ్రీ ఆర్గానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ 5 లక్షల రూపాయల విరాళాలను అందజేసి నట్లుగా జిల్లా కలెక్టర్ తెలిపారు.పై కంపెనీలు విరాళంగా అందజేసిన రూ.43,25,000/- లను ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు అందజేసేం దుకు పరిశ్రమ ల యజమానులు, పారిశ్రామిక వేత్తలు, అన్ని రంగాలవారు ముందుకు రావాలని కలెక్టర్ విజయకృష్ణన్ అన్నారు.

## ఈనెల 7,8 తేదీల్లో కలకత్తాలో "ఏ ఐ ఎన్ ఈ ఎఫ్" కేంద్ర కార్యవర్గ సమావేశాలు

**మచిలీపట్టణం, (విశాఖ సమాచారమ్):** అఖిల భారత వార్తాపత్రిక ఉద్యోగుల సమాఖ్య (ఏ ఐ ఎన్ ఈ ఎఫ్ ) కేంద్ర కమిటీ కార్యవర్గ సమావేశాలు ఈనెల 7,8 తేదీల్లో కలకత్తాలోని 88, పాతూరియా ఘాట్ స్ట్రీట్ లోని రాధే గెస్ట్ హౌస్ నందు జరుగుతాయని ఏ ఐ ఎన్ ఈ ఎఫ్ జాతీయ సీనియర్ ఉపాధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఏ పి జె యు ) ప్రధాన కార్యదర్శి చలాది పూర్ణచంద్ర రావు ఈరోజు ఇక్కడ ఒకప్రకటనలో తెలిపారు. రెండు రోజులపాటు జరిగే ఈ సమావేశాల్లో రిటైర్డ్ జర్నలిస్ట్స్ జాతీయ పెన్షన్ పథకం, నిలిపివేసిన జర్నలిస్ట్స్ రైల్వే రాయితీ ప్రయాణ పాసుల పునరుద్ధరణ,వేతన బోర్డు సిఫార్సుల విషయములో జాప్యం పై కేంద్రం చొర చూపాలనే అంశాలతో పాటు మరికొన్ని సమావేశంలో చర్చించటం జరుగుతుందన్నారు.

దేశంలోని వివిధ రాష్ట్రాలనుండి 40 మంది కేంద్ర వర్కింగ్ కమిటీ సభ్యులు పాల్గొంటారని పూర్ణచంద్ర రావు ఆ ప్రకటనలో తెలిపారు.



సం. చలాది పూర్ణచంద్ర రావు, జాతీయ సీనియర్ ఉపాధ్యక్షులు, ఆల్ ఇండియా న్యూస్పేపర్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, న్యూ ఢిల్లీ & జనరల్ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఏపిజెయు), మచిలీపట్టణం.

## 'సమత ' కళాశాలలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సమతా కళాశాలలో వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి కళాశాల డీన్ ప్రొఫెసర్ ఎస్.విజయ రవీంద్ర గారు మాట్లాడుతూ ప్లాస్టో పారిస్ విగ్రహాల వలన పర్యావరణానికి హాని కలుగుతుందని అందుకే అందరూ మట్టితో చేసిన విగ్రహాలను వినియోగించాలని తెలియజేశారు. అనంతరం కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా సమత కళాశాలలో అందరికీ మట్టి విగ్రహాలను పంపిణీ చేసామని, వినాయకుని యొక్క ఆశీస్సులు అందరికీ ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస పి.వో లు డాక్టర్ బి.రాజేష్ కుమార్ గారు, జి.రామకృష్ణ గారు అధ్యాపకులకు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. ఉచితంగా విద్యార్థులకు, అధ్యాపకులకు సుమారుగా 150 మట్టి వినాయక విగ్రహాలను అందజేశారు.

## గాయత్రి లో పౌష్టిక ఆహార ప్రాధాన్యత - ప్రదర్శన




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక యం.వి.పి. కోలనీలో గాయత్రీ విద్యాపరిషత్ మరియు పి.జి. కళాశాల (అటానమస్) సమావేశ డిగ్రీ మందిరంలో బయోకెమిస్ట్రీ విభాగం విద్యార్థుల ద్వారా ఆరోగ్యకరమైన జీవనం సాగించడానికి ఆవశ్యకమైన పౌష్టిక ఆహార ప్రాధాన్యత పట్ల అవగాహన కలిగించే వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ప్రకృతిలో లభించే ఏ పదార్థములను మనం ఏరీతిగా స్వీకరిస్తే రోగనిరోధకశక్తి పెరిగి మానవులు ఆరోగ్యవంతముగా ఉంటారో విద్యార్థులు 'స్టాల్స్ ' ఏర్పాటు చేసి వివరించారు. ఈ ప్రదర్శనను పర్యవేక్షించిన తరువాత ఆచార్య ప్రగడ రాజ గణ పతి గారు, యాజమాన్య సభ్యులు మాట్లాడుతూ తగిన ఆహారాన్ని తీసుకోవడంలో జాగ్రత్త వహించాలని యుక్తాహార విహారస్య అనే భగవద్గీతలో వాక్యాన్ని గుర్తు చేశారు, సరి అయిన అహారపు అలవాట్ల వలన యువతరం భావి జీవితానికి బంగారు బాట అని పేర్కొన్నారు. ఆచార్య వి. యస్. ఆర్. కృష్ణప్రసాద్. యాజమాన్య సభ్యులు, తమ ప్రసంగంలో యువతరం ప్రదర్శించిన పౌష్టిక ఆహార ప్రదర్శన విద్యావంతులకు చక్కని అవగాహన కల్పించింది అని తెలియ చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళ్యాణ్ రావాడ, ఆంధ్ర విశ్వవిద్యాలయం. ఫుడ్ అండ్ న్యూట్రిషన్ విభాగం వారు మన ఇళ్లల్లో మనమే అన్నివిటమిన్లు కలిగిన వాటిని ప్రగృతి సిద్ధముగా పొందే ప్రయత్నం చేయాలి అన్నారు. శ్రీయుతులు డి .గిరధర్ డైరక్టరు, యు.ఇ కోర్సులు వారు మాట్లాడుతూ మన ఆహారపు అలవాట్లను క్రమబద్ధముగా చేసుకొంటే అరోగ్యవంతమైన జీవనం సాధ్యమన్నారు. జాతీయ పౌష్టిక ఆహార వారోత్సవాల్లో అతిథులను డాక్టర్ ఇలాహీ షేక్ ఆహ్వానించగా, శ్రీమతి సుష్మా చంద్ర సమన్వయకర్తగా వ్యవహరించారు . విద్యార్థి కోటేశ్వరి ఓట్స్, రాగి , డ్రై ఫ్రూట్స్ ముఖ్యమని వందన సమర్పణ చేసింది.

# మోటుపల్లి ప్రసన్నకుమార్‌కు... డాక్టర్ నాయుడమ్మ స్మారక పురస్కారం



వివరాలు వెల్లడిస్తున్న రఘునాథబాబు.. పక్కన కొల్లి అరవింద్ ఘోష్, కొత్త సుబ్రహ్మణ్యం



ప్రసన్నకుమార్

**తెనాలి టౌన్, (విశాఖ సమాచారమ్):** గర్వకారణంగా నిలిచిన శాస్త్రవేత్త డాక్టర్ యలవర్తి నాయుడమ్మ స్మారక పురస్కారం-2024ను నైవేలి లిగ్నేట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ మోటుపల్లి ప్రసన్నకుమార్‌కు అందజేయునున్నట్లు డాక్టర్ యలవర్తి నాయుడమ్మ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫౌండేషన్ ఛైర్మన్ యడ్లపాటి రఘునాథబాబు తెలిపారు. తెనాలి కుమార్ పంప్స్ సమావేశ మందిరంలో గురువారం విలేకర్లతో మాట్లాడుతూ పురస్కార కమిటీ ఈ మేరకు ఎంపిక చేసినట్లు వివరించారు. ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ కొత్త సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈనెల 10న సాయంత్రం గంటలకురామకృష్ణ కవి కళాక్షేత్రంలో పురస్కార ప్రదానోత్సవం ఉంటుందని చెప్పారు. మంత్రి నాదెండ్ల మనోహర్ ముఖ్యఅతిథిగా, చెన్నైలోని సీఎల్ ఆర్ఐ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ స్వర్ణ వి.కాంత్ ఆత్మీయ అతిథిగా హాజరవుతారని వివరించారు. నాయుడమ్మతో అనుబంధాన్ని మెరైన్ శాస్త్రవేత్త కొల్లి అరవింద్ ఘోష్ గుర్తు చేసుకున్నారు. విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ రంగంలో దేశంలోని నిపుణుల్లో ఒకరిగా ప్రసన్నకుమార్ ఖ్యాతి గడించారు.

# గురువులు చూపిన బాటలో శిష్యులు దూసుకుపోవాలి

### ఆధునిక భారత నిర్మాణంలో ప్రతీ ఒక్కరూ సమిధ కావాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** నేటి విద్యార్థులే రేపటి నవ భారత నిర్మాతలుగా ఎదుగుతారని రెప్లికాన్ ఐఐటీ జీ నీట్ అకాడమీ డైరెక్టర్ డి.పి.ఎన్.రామకృష్ణ విద్యార్థులకు పిలుపు నిచ్చారు. విద్యార్థులు చదువుతోపాటు సైంటిఫిక్ టెంపోను అలవర్చుకోవాలని వారు సూచించారు. గురు పూజోత్సవాన్ని పురస్కరించుకుని అకాడమీలో మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టుల్లో క్విజ్ పోటీలు నిర్వహించారు.

క్విజ్ పోటీలు విద్యార్థుల మెదళ్లను పాదరసంలా తీర్చిదిద్దుతాయి. వారిలో దాగి ఉన్న శక్తి సామర్థ్యాలను తెలివి తేటలను వెలుగులోకి తెస్తాయి. వారిలో ప్రతిభా పాటవాలకు పరీక్ష పెడతాయి. ప్రపంచంతో పోటీ పడేలా విద్యార్థులను సంసిద్ధం చేస్తాయి. ఈ లక్ష్యంతోనే రెప్లికా అకాడమీ క్విజ్ పోటీలు నిర్వహించింది. దాదాపు 40 మందికి పైగా విద్యార్థులు ఈ క్విజ్ పోటీల్లో పాల్గొన్నారు. పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు డైరెక్టర్లు రామకృష్ణ, డి.శివనాయుడు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ భారత దేశం రానున్న కాలంలో ప్రపంచంలోనే మూడవ అతి పెద్ద ఆర్థిక శక్తిగా అవతరించనుందన్నారు. అది సాధ్యం కావాలంటే నేటి యువత చదువుల్లో రాణిస్తూ మేథస్సును పెంపొందించుకోవాలన్నారు. నవభారత నిర్మాణంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు కేవలం పరీక్షల సమయాల్లోనే కాకుండా నిరంతరం పుస్తకాలపై శ్రద్ధ పెట్టి జ్ఞానాన్ని పెంపొందించుకుంటూనే ఉండాలన్నారు డైరెక్టర్ శివనాయుడు. నిరంతర సాధన అన్నది ప్రతీ ఒక్కరి జీవితానికి అవసరమన్నారు. నిరంతర సాధన వల్లనే డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ దేశానికే ఆదర్శంగా నిలిచి గురువులకే గురువు అయ్యారని ఆయన జీవితాన్ని పిల్లలు ఆదర్శంగా తీసుకోవాలని శివనాయుడు సూచించారు. క్విజ్ పోటీల్లో బహుమతులు అందుకున్న విద్యార్థులు మాట్లాడుతూ ఇటువంటి పోటీలు తమకి ఎంతో ఆనందాన్ని వింత అనుభూతిని మిగిల్చాయన్నారు. భారత దేశ ప్రగతిలో తాము కీలక పాత్ర వహించే స్థాయికి ఎదగాలన్నది తమ లక్ష్యమన్నారు విద్యార్థులు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గొర్లి వెంకటరమణ, కాళ్ల పవన్, అరుణ్ కుమార్, ఎం కృష్ణారావు, అనూష తదితరులు పాల్గొన్నారు

# అవసాన దశకు పార్వతీపురం ఐటీడీఏ



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** గత కొంతకాలంగా పార్వతీపురం ఐటీడీఏలో జరుగుతున్న పరిణామాలు చూస్తే ఐ టి డి ఏ అవసాన దశకు చేరుతున్నట్లుందని జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు ఆరోపించారు. శుక్రవారం ఆయన పార్వతీపురంలో విలేకరులతో మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా గిరిజన అభివృద్ధికి తనదైన శైలిలో ఎనలేని సేవలు అందించి ఘన చరిత్ర కలిగిన పార్వతీపురం ఐటీడీఏ రాను రాను నిర్వీర్యం అవుతున్నట్లు కనిపిస్తోందన్నారు. పార్వతీపురం సబ్ ప్లాన్ గిరిజనులకు అండదండలు అందించే ఐటిడిఏ ఇప్పుడు ఆ భరోసా కల్పించే స్థితిలో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులే ఉప ముఖ్య మంత్రులుగా, మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా పదవులు అనుభవించినా ఐటీడీఏకు ఒరిగిందేమీ కనిపించలేదని ఆరోపించారు. సుమారు నాలుగేళ్లుగా ఐటిడిఏ గవర్నింగ్ బాడీ సమావేశం నిర్వహించకపోవటమే పాలకులకు ఐటీడీఏ పై ఎంత శ్రద్ధ ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. కీలకమైన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి పోస్ట్ తో పాటు ఐటిడిఏలో ముఖ్యమైన ఈ ఈ, మేనేజర్, ఏవో పోస్టులు ఖాళీగా ఉండడంతో పాలన ఎలా సాగుతుందని ప్రశ్నించారు. ముఖ్యమైన ఎపిడిమిక్ సీజన్లో ఇలా జరగటం బాధాకరమన్నారు. ఈ రోజుల్లో కూడా కేవలం జ్వరాలకు గిరిజనులు మృత్యువాత పడుతుండడం బాధాకరమన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాగా అవతరించాక, జిల్లా కలెక్టరేట్ వచ్చాక, దాదాపు ఐటీడీఏ జీవచ్ఛవంలా మారిందన్నారు. ముఖ్యంగా గిరిజనాభివృద్ధికి వినియోగించాల్సిన సుమారు 4.5 కోట్ల రూపాయలు నిధులు మళ్లింపు అన్యాయమన్నారు. అలాగే ఐటిడిఏ కోసం నిర్మించిన భవనంతో పాటు ఐటీడీ ఏ ప్రాజెక్టు అధికారికి చెందిన బంగ్లా, స్టాఫ్ క్వార్టర్స్ ఐటిడిఏకు దూరమయ్యాయన్నారు. గిరిజనుల ఉద్యోగాలు గిరిజనేతరులకు ఇచ్చారంటూ ఇటీవల గిరిజన సంఘాలు ఐటిడిఏ కార్యాలయం వద్ద దీక్షలు చేపట్టడం చూస్తుంటే ఐటిడిఏ పాలన గిరిజనుల కోసమా...? గిరిజనేతరుల కోసమా...? అని ఆయన ప్రశ్నించారు. విజయనగరం జిల్లా పరిషత్ నుంచి పెద్ద సంఖ్యలో ఉద్యోగులను ఐటీడీఏ కు తీసుకొచ్చి ఇక్కడే వారికి ప్రమోషన్లు ఇచ్చి ఐటీడీఏను మరో చిన్న జిల్లా పరిషత్తుగా మార్చివేశారని ఆరోపించారు. రానున్న రోజుల్లో ఐటీడీఏ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ కార్యాలయంగా మార్చేందుకు తెర వెనుక పావులు కదుపుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. భవిష్యత్తులో ఐటీడీఏ కార్యాలయం జిల్లా పరిషత్ కార్యాలయంగా మారకుండా గిరిజన పాలకులు, గిరిజన సంఘాలు, గిరిజన పెద్దలు, మేధావులు, జాగ్రత్త పడాలన్నారు. ఇప్పటికీ సవర భాషా వాలంటీర్ల సమస్యతో పాటు ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో ఏఎన్ఎంల నియామకం తదితర సమస్యలు ఐటిడిఏ ను వేధిస్తున్నాయన్నారు. ఇక విద్య, వైద్యం, రహదారి, పౌష్టికాహారం, రక్తహీనత తదితర సమస్యలతో గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా పాలకులు, ప్రభుత్వము స్పందించి జీవచ్ఛవములా మారిన పార్వతీపురం ఐటీడీఏ ను బతికించి, ఐటీడీఏ ఘన చరిత్రను తెలుసుకొని, గత వైభవాన్ని మళ్లీ తీసుకురావాలని ఆయన కోరారు.

# బలిజిపేటలో ఘనంగా పౌష్టికాహార మహోత్సవాలు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** బలిజిపేట కళింగ వైశ్య భవనంలో శుక్రవారం పౌష్టికాహార మాహెూత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర వివిధ అంగన్వాడీ కేంద్రాల గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందజేసి, సీమంతాలు నిర్వహించారు. కార్యకర్తలు ఇంటి వద్ద తయారు చేసి తీసుకొవచ్చిన వివిధ పిండి వంటకాల స్టాళ్ళను అయన పరిశీలించి వాటి రుచులను చూసారు. అనంతరం వాటిని గర్భిణులకు, బాలింతలకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గర్భిణులకు మెరుగైన పౌష్టికాహారాన్ని అందజేస్తే పుట్టిన పిల్లలకు అంగవైకల్యం సంక్రమించచందన్నారు అలాగే అంగన్వాడీ కిట్లు గర్భిణులకు ఇస్తే ఎంతో మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ డీ పీ వో సులేఖ, సర్పంచి రాగలత, తెదేపా మండల అధ్యక్షులు వేణుగోపాలనాయుడు, తెదేపా నాయకులు రావిమాస్టర్, సాయికుమార్, పాపినాయుడు, అప్పారావు, రౌతు వేణుగోపాలరావు,సీతానగరం మండలాల అంగన్వాడీలు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నైబర్ ఫౌండేషన్ వితరణ



**విజయవాడ, (పీఐబీ):** విజయవాడలో జరిగిన వరదలలో నిరాశ్రయులకు కాకినాడకు చెందిన నైబర్ ఫౌండేషన్ ఆహార పదార్థాలు, దుప్పట్లు పంపిణీ చేశారు.

గాజుల పేట, వై ఎస్ ఆర్ కాలనీ 1, మరియు 2 లలో పేదలకు, మరియు ఫెర్రీ ప్రాంతంలో సర్వం నష్టపోయిన పేదలకు తమ వంతుగా ఆహార పదార్థాలతో పాటు, దుప్పట్లు వితరణ గావించారు. సుమారు 2500 మందికి సహాయం చేసినట్లు ఫౌండేషన్ అధ్యక్షులు ఎం.సూర్యారావు తెలిపారు. ఇందుకోసం రూ. 4లక్షల50 వేలు ఖర్చు చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా సూర్యారావు మాట్లాడుతూ విజయవాడ నగర ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న సహాయక చర్యలను అభినందించారు. సహకరించిన నైబర్ ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సెక్రెటరీ కె.అబ్రహం లింకన్, ట్రేజరెర్ కె.మోజెస్ కుమార్, పి.రాజు, కె.డేవిడ్ రాజు,బి.సి.హెచ్.కోటేశ్వరరావు, రమేష్ మరియు ఇబ్రహీంపట్నం ప్రసాద్రావు నగర్ కు చెందిన యువకులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక ప్రతిమలను పూజిద్దాం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా పండగ జరుపుకుందామని ఆదర్శనగర్ హెల్పింగ్ హాండ్స్ ఛైర్మన్ గంగా రాము అన్నారు. శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక చవితి మహోత్సవములు సందర్భంగా ఆదర్శనగర్ హెల్పింగ్ హాండ్స్ ఛైర్మన్ గంగా రాము తన సొంత నిధులతో ఆదర్శనగర్ హెల్పింగ్ హాండ్స్ వారి ఆధ్వర్యంలో 516 వినాయక ప్రతిమలు 16 పేజీల గల వ్రత పుస్తకం విత్తనము ఉచితంగా పంపిణీ చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా గంగా రాము మాట్లాడుతూ "మానవ మనుగడ ప్రకృతి మీదనే ఆధారపడి ఉంది, మనం బ్రతకాలి అంటే పచ్చదనం కావాలి. పచ్చదనం కావాలి అంటే మట్టి కావాలి. అలాంటి మట్టిని నిమజ్జనం పేరుతో చెరువుల్లో, నదుల్లో, సముద్రాలలో కలిపేయడం మంచిది కాదు అని. కనీసం ఈ ఏడాది నుండి అయిన వినాయకుడి నీ మొక్క రూపంలో ఇంట్లోనే ఉంచుకునే సంప్రదాయం మొదలు అవ్వాలని. తద్వారా పర్యావరణానికి హితము జరుగుతుందని మా అందరి అకాంక్ష అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ గంగా రాము గారి ఇద్దరు కుమారులు పాటు వైస్ ఛైర్మన్ రాగతి రామ కృష్ణ, డీజే రాము, ఉప్పిలి శ్రీకాంత్,మోస మురళి మరియు లిటిల్ బాయ్స్ & FCC టీమ్ మెంబర్స్ పాల్గొన్నారు.

## వరద సహాయక చర్యలు నిర్వహిస్తున్న స్వాంతన ఎన్ జి ఒ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విజయవాడలో ఇటీవల సంభవించిన భారీ వరదలకు స్పందించిన విశాఖకు చెందిన స్వాంతన చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వరద బాధితులను ఆదుకునేందుకు సహాయక చర్యలు చేపట్టింది. ఈ సంస్థకు చెందిన బృందం మూడు రోజులుగా క్షేత్రస్థాయిలో ఉండి కీలక సహాయాన్ని అందిస్తోంది. పాత రాజరాజేశ్వరిపేట, కొత్త రాజరాజేశ్వరిపేట, అజిత్ సింగ్ నగర్, అమరావతి కాలనీ, రామకృష్ణ పురం, ఆంధ్రప్రభ కాలనీ, అంబాపురం, పైకాపురంలో సహాయక చర్యలు నిర్వహించారు. బాధిత వర్గాలకు వెయ్యికి పైగా వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. కుటుంబాలను ఆదుకునేందుకు పాల ప్యాకెట్లు, పెరుగు ప్యాకెట్లు అందజేశారు. ఆహార పదార్థాలు పంపిణీ నిర్వహించారు. అవసరమైన వారికి వైద్య సహాయం మందులను అందిస్తున్నారు. ఎల్.ప్రజ్ఞాన్ నేతృత్వంలో, డాక్టర్ భానుప్రకాష్ మార్గదర్శకత్వంలో 15 మంది సభ్యుల బృందం విజయవాడలో సహాయక చర్యలు నిర్వహిస్తోంది.

# వినాయకుడిని పూజిస్తే అన్ని విజయాలే



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సృష్టి లో ఆదిదేవుడు, ప్రధమ పూజితుడు వినాయకుడిని పూజిస్తే అన్ని విజయాలే సిద్ధిస్తాయని మహా విశాఖ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డివి రమణమూర్తి అన్నారు. శుక్రవారం ఇక్కడ వేమన మందిరము లో ఏపీ వర్కింగ్ జర్నలిస్టు ల ఫెడరేషన్,ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో. నిర్వహించిన వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పర్యావరణానికి మేలు చేస్తూ మట్టి గణపతి విగ్రహాలను పూజించడం ఎంతో అభినందనీయం అన్నారు. అలాగే మంచి మంచి పూల,పండ్ల మొక్కలు కూడా పంపిణీ చేయడం వల్ల ప్రకృతికి ఎంతో మేలు జరుగుతుంది అన్నారు.

వ్రతకల్పంతో పాటు అన్ని వస్తువులు అందజేసిన జర్నలిస్టుల ఫెడరేషన్ కు ఆయన అభినందనలు తెలిపారు. గౌరవ అతిథిగా హాజరైన కళా ఆస్పత్రి అధినేత డాక్టర్ పివి రమణమూర్తి మాట్లాడుతూ ప్రతి యేటా జర్నలిస్టులు పండుగలు నిర్వహించడం, అందులో తమను భాగస్వామ్యం చేయడం ఎంతో సంతోషం కలిగిస్తుందన్నారు. సమాజానికి నిరంతరం సేవలు అందించే జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు వినాయక చవితిని ఆనందమయము గా జరుపుకోవాలని డాక్టర్ రమణ మూర్తి ఆకాంక్షించారు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీను బాబు మాట్లాడుతూ ప్రతి యేటా కూడా వినాయక చవితి, ఉగాది, విజయదశమి పండుగలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.స్వాతి ప్రమోటర్స్ ఎండీ రమేష్ రెడ్డి 500 సబ్బవరం ప్రాంతానికి చెందిన గుప్త 400 విగ్రహాలను అందచేశారని వారికి తమ అసోసియేషన్ లు ధన్యవాదములు తెలియచేస్తున్నట్లు శ్రీను బాబు చెప్పారు.మొక్కలు వ్రతకల్ప పుస్తకాలు కలిపి జర్నలిస్టులకు కిట్ బ్యాగ్ లు అందజేయడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమం లో జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పోతుమహంతి నారాయణ్,డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఏ.సాంబశివరావు ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.రవికుమార్ ఉపాధ్యక్షులు కామాకుల మురళీకృష్ణ, కృష్ణమూర్తి నాయుడు,నారాయణరాజు,ఆనంద్,

జాయింట్ సెక్రెటరీ పక్కి వేణుగోపాల్, నగేష్, నాయుడు, సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు చింతా ప్రభాకరరావు,పి.రవిశంకర్, బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షుడు ఈరోతి ఈశ్వరరావు, కార్యదర్శి కే.మదన్ మరియు ఎం. అనురాధ,దేవత్రినాథ్,జి.ఆర్.ఎన్ రమేష్ ఎమ్మెస్సార్ ప్రసాద్,స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వి.జగన్మోహన్ రావు సలహాదారులు మహేష్ బాబు,రమేష్, డి. ఎన్. ఎస్,సాయి, చక్రపాణి, కె.వి శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధికి కోటి రూపాయల చెక్ ను అందజేసిన అనకాపల్లి ఎం.పీ కుటుంబ సభ్యులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఏపీలో వరద బీభత్సం,భారీ వర్షాలు, వరదల కారణంగా రాష్ట్రము లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి పట్ల అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీ.ఎం రమేష్ కుటుంబ సభ్యులు చలించిపోయారు.ఈ క్రమంలో వరద బాధితులకు సాయం చేసేందుకు పెద్ద మనసుతో ముందుకు వచ్చి రెండు రోజుల క్రితం కోటి రూపాయలు విరాళం ప్రకటించిన నేపథ్యంలో శుక్రవారం ఉదయం విజయవాడ లో ఎం.పీ సీ.ఎం రమేష్ సోదరులు సీ.ఎం రాజేష్ , తనయుడు సీ.ఎం రీత్విక్ తో కలసి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి ఆంధ్రప్రదేశ్‌లో వరద బాధితుల సహాయార్థం కోటి రూపాయల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎం రమేష్ కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసి అభినందించారు.దాతృత్వం ప్రదర్శించడంలో తనకు తానే సాటిగా నిరూపించుకునే సీ.ఎం రమేష్ వ్యక్తిత్వంలానే తండ్రికి తగ్గ తనయుడు అంటూ సీ.ఎం రీత్విక్ పై ప్రశంసలు కురిపించారు.అనంతరం అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ మాట్లాడుతూ ఇటీవల ఏపీలో కురిసిన భారీ వర్షాల వలన విజయవాడలో జరిగిన వరద బీభత్సం నన్ను ఎంతగానో కలచివేసింది అని వరదలతో ప్రజలకు అంతులేని కష్టం, అపార నష్టం వాటిల్లిన నేపథ్యంలో వరద బాధితులను ఆదుకునేందుకు, వారికి అండగా నిలుస్తున్న ప్రభుత్వానికి చేయూతగా ఉండేందుకు ఈరోజు మా సోదరుడు సి.యం.రాజేష్, కుమారుడు రిత్విక్ చేతులమీదుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి రూ.కోటి రూపాయల విరాళాన్ని అందజేయడం జరిగింది అన్నారు.అదేవిధంగా విజయవాడకు విరాళాలు అందజేస్తున్న అనకాపల్లి జిల్లా పారిశ్రామిక వేత్తలకు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు, ప్రజలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# ఫ్రైడే డ్రైడే యొక్క ప్రాముఖ్యతను తెలియచేసిన ఎఎంఓహెచ్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శుక్రవారం డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు ఫిషర్ మెన్ కోలని 98 వార్డుసచివాలయ పరిదిలో పట్టణ ఆరోగ్య కేంద్రమును సందర్శించి అక్కడ నమోదైన డెంగ్యూ బారిన పడిన వారి గృహమును సందర్శించి అక్కడ చుట్టుపక్కల యాంటీ లార్వల్ ఆపరేషన్స్ జరిగాయో లేదో తెలుసుకుని, అక్కడ ప్రజలకు అవగాహన కలుగ చేసారు. ఫ్రైడే డ్రైడే యొక్క ప్రాముఖ్యతను తెలియచేస్తూ ఆ ప్రాంతములో లార్వా అధికంగా ఉండడం గమనించి సత్వర చర్యలు తీసుకోవాలని ఎఎంఓహెచ్ వారికి ఆదేశించారు. అక్కడ పట్టణ ఆరోగ్య కేంద్రము వైద్యాధికారి వారిని ఎఎంఓహెచ్ మరియు మలేరియా సిబ్బంది తో సమన్వయము చేసుకుని తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మరియు మలేరియా వారికి ఐఈసీ (ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్) కార్యక్రమాలు చేపట్టాలని తెలియచేసారు. పరిసర ప్రాంత ప్రజలందరికి కూడా నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని సాధ్యమైనంత వరకు దోమల నుండి రక్షణగా దోమతెరలు వాడాలని ఇళ్లల్లో ఫ్రిడ్జ్ వెనుక బాగం లో, వాటర్ హెడ్ ట్యాంక్ లలో, నీటి కుండీలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని తెలియచేసారు. అక్కడ హెల్త్ సెక్రెటరి, ఆశా కార్యకర్త, మలేరియా మరియు సానిటేషన్ సిబ్బంది కి పలు సూచనలు చేసారు. అదేవిధంగా అక్కడ జరుగుతున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను, ఆక్టివ్ సర్వేలేన్స్ అఫ్ మలేరియా మరియు డెంగ్యూ, అడల్ట్ బి.సి.జి. వాక్సిన్, సెషన్ ప్లానింగ్, లబ్దిదారుల జాబితా తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేసారు. అదేవిదంగా అరొగ్య సిబ్బంది అందరు ఎఫ్ఆర్ఎస్ హాజరు వేయాలని, లీవ్ రిజిస్టరు, మూవ్మెంట్ రిజిస్టర్ మెయింటైన్ చెయ్యాలని అదేశించారు. తదుపరి ఎనిమియా మీద ఎఎన్ఎంఎస్ ఆశా కార్యకర్తలు, సూపర్ వైజర్స్ ను లబ్దిదారులను గుర్తించి ప్రతీ గర్భిణీ స్త్రీకు ఐరన్ మాత్రలు అందచేయాలని తెలియచేసారు. ఈ సందర్భన లో పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, మరియు నాగభూషణం ఎంపీహెచ్ ఈఓ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# శక్తి అమ్మవారి వాడ బల్లి సేవా సంఘానికి మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి భారీ విరాళం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శ్రీ శ్రీ శ్రీ ఆది శక్తి అమ్మవారి వాడబల్జి సేవా సంఘానికి విశాఖ దక్షిణ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ లక్ష రూపాయల విరాళం అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక భావన పెంపొందాలని కోరారు. ఆధ్యాత్మిక చింతన వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని చెప్పారు.

మానసిక ప్రశాంతతకు భక్తి భావం కూడా ఎంతో దోహదపడుతుందని అన్నారు. క్రమంలోనే ఈ సేవా సంఘానికి తాను విరాళం అందించినట్లు చెప్పారు. భవిష్యత్తులో కూడా ఈ ఆలయ అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో 34 వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి గారు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు లింగం శ్రీను , యర్ని మాంబ అమ్మవారి గుడి చైర్మన్ లండ రమణ, అప్పలరాజు, సత్తిబాబు, దూడ అప్పారావు, నాగమణి, దానియమ్మ, శ్రీను, తాతబ్బాయి, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కు వినాయక చవితి శోభ

## భక్తులతో కిటకిట లాడిన తగరపువలస మార్కెట్ ఆకాశాన్నంటిన ధరలు





**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** తగరపువలస మార్కెట్ సాధారణ రోజుల్లోనే రోడ్ పైనే వ్యాపార లావాదేవీలు, వాహనాల రాకపోకలతో నిత్యం తీవ్రమైన రద్దీ తో ఉండడం సాధారణం అయిపొయింది. అటువంటిది హిందువుల తొలి పండుగ వినాయక చవితి అంటే మార్కెట్ స్థితి విభిన్నంగా ఉంది. మార్కెట్ కు వెళితే పద్మవ్యూహం లో చిక్కుకొన్నట్లే. సరిగ్గా శుక్రవారం అదే జరిగింది. వినాయకచవితి పండుగను చేసుకొనే హిందూ భక్తుడు లేడంటే అది అతిశయోక్తి కాదు. ఇకతగరపువలస మార్కెట్ శుక్రవారం తగరపువలస, భీమిలి,ఆనందపురం, పద్మనాభం, భోగాపురం ఇలా ఒకటేమిటి వివిధ ప్రాంతాలనుండి వినాయక పూజా సామాగ్రి కొనేందుకు వచ్చిన భక్తులతో కిటకిటలాడిపోయింది. ఒక పక్క భక్తుల తాకిడి, మరో పక్క ట్రాఫిక్ లను నిలువరించడం లో ట్రాఫిక్ ఎస్ ఐ చిరంజీవిరావు, సిబ్బంది ప్రకాష్ తదితరులు సర్కస్ ఫీట్లు చేసారనే చెప్పక తప్పదు.

**ఆకాశన్నంటిన ధరలు** : వినాయక చవితి కి ప్రధానం గా కావలసినది వినాయక ప్రతిమలు, విగ్రహాలు. ఒక పక్క పర్యావరణ హితాన్ని కోరుకొనే వారు మట్టి వినాయక ప్రతిమలను, విగ్రహాలను కొనుగోలు చేస్తుంటే, మరో పక్క అందం గా రంగులతో ఆకర్షణీయం గా ఉన్న ప్లాస్టర్ అఫ్ పారిస్ ప్రతిమలు, విగ్రహాలు మార్కెట్ లో అందుబాటులో ఉండడం తో భక్తులు వారికి నచ్చినవి కొనుగోలు చేసారు. ఇక మట్టి వినాయక ప్రతిమలు (చిన్నవి) 50 నుండి డి 100 రూపాయిలు,2నుండి 5,10 అడుగుల మట్టి వినాయక విగ్రహాలు 500నుండి 2000 వేల వరకు ధరలకు అమ్ముతున్నారు. అలాగే ప్లాస్టర్ అఫ్ పారిస్ ప్రతిమలు 100 రూపాయిలు ఆ పైన విగ్రహాల వరకు (సుమారు 5 నుండి 10 అడుగులు) 1000 3000 వేలు భక్తుల డిమాండ్ మేరకు 5వేలు 10 వేలు కూడా ధరలు పలుకుతున్నాయి

ఇక అరటిపళ్ళు ( చిన్నవి డజను) 100 రూపాయిలు పెద్దవి 200 రూపాయిలు, నారి కేళంలు చిన్న సైజు 30 నుండి 40,పెద్దవి 50 నుండి 60 రూపాయిల ధర ఉన్నది. ఆపిల్, నారింజ, బత్తాయి, దానిమ్మ, వెలగ, జామ, సీతాఫలం, మారేడు మొక్క జొన్న, చెరుకు రెండేసి చొప్పున ఒక సెట్ 300 నుండి 350 రూపాయిలు, మురమల్లె పూలు దండ 100నుండి 150,మూర విరజాజి దండ 100 రూపాయిలు, విడి పూలు 3చామంతులు 20రూపాయిలు, బంతి పూలు(3) 20, గరిక చిన్న ప్యాక్ 20రూపాయిలు తమలపాకులు 20రూపాయిలు పత్రి 20 రూపాయిలు వినాయక మండప పాలవెల్లి (రంగులు, సైజ్ ను బట్టి)20,40,60 70 రూపాయిలవరకు అమ్ముడు పోయాయి. అలంకరణ దండలు(ప్లాస్టిక్) చిన్నవి 50 రూపాయిలు పెద్దవి 150 నుండి 200 రూపాయిల వరకు ధరలు పలికాయి. అయినా భక్తులు లేటు చేస్తే వాటి ధరలు పెరిగిపోతాయనే ఆందోళనతో పోటీపడికొన్నారు.

కొసమెరుపు సాధారణ వినియోగదారుడు ఎందుకు అంతంతా ధరలు చెప్పి భక్తులను ఇబ్బంది పెడుతున్నారు అని అమ్మకం దారులను అడిగితే వారి సమాధానం ఈ రోజు రేపు రాదు. వినాయక చవితి వెళితే ఎవరు కొంటారు అందికే భక్తుల ఆశక్తి, ఆత్రుత ను బట్టి తమకు నచ్చిన ధరలకు అమ్ముకొంటున్నాము, కొంటే కొనండి లేకపోతే మీ దారి మీరు చూసికోండి అని ఖరాఖండిగా చెప్పడం తో బిత్తరపోయిన భక్తులు ఏమి అనలేక అవికూడా దొరకవేమో అని అనుకొనే వారు చెప్పిన ధరలకే కొనుగోలు చేసి వెనుదిరిగారు.




VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.Ravi Kumar) : 94908 12271 Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.